


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 246, పేజీలు - 09

గురువారం, డిసెంబర్ 14, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్ ఆన్ డ్యూటీ

### - మారాలంటూ శ్రీనివాస్ రెడ్డి స్ట్రిక్ట్ వార్నింగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ టవర్‌లో గల కార్యాలయంలో బుధవారం ఉదయం సందీప్ శాండిల్య నుంచి ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. 1994 బ్యాచ్,

## దేశంలో హెలికాప్టర్‌లో తిరిగే ఐఏఎస్ ఆమె ఒక్కరే

### - స్మిత సబర్వాల్‌పై ఆకునూరి మురళి సంచలన ట్వీట్

- స్మితా సబర్వాల్‌ను కేంద్రానికి పంపొద్దు
- చేసినవన్నీ చేసి తప్పించుకోవడం ఫ్యాషన్ అయ్యింది
- మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పోస్టు వైరల్

6లో






## అసెంబ్లీలో కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల ఫైట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల ఫైట్ ముగిసింది. ఆ ఫైట్ లో కాంగ్రెస్ ను అధికార పార్టీగా కూర్చోబెట్టిన ఓటర్లు, అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కట్టబెట్టారు. ఇప్పుడు ఆ రెండు పార్టీల స్థానాలు మారినా ఫైట్ మాత్రం కామనే. అయితే ఇప్పుడు నిన్న మొన్నటిదాకా సాగిన ఎన్నికల సమరం కాస్తా అసెంబ్లీ ఫైట్ గా మారనుంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అధికార పార్టీ 64 మంది సభ్యులతో, ఒక్క సీపీఐ ఎమ్మెల్యే మద్ధతుతో, ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. మరో వైపు 39 ఎమ్మెల్యేలతో గులాబీ పార్టీ, 8 మంది ఎమ్మెల్యేలతో కమలం పార్టీ, 7 గురు ఎమ్మెల్యేలతో ఎం.ఐ.ఎం పార్టీ ఈ కొత్త అసెంబ్లీలో కొలువు తీరనున్నాయి. ఇవన్నీ కాంగ్రెస్ టార్గెట్ గా పని చేయనున్నాయి.

### తెలంగాణ వచ్చాక ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్..

తెలంగాణ తెచ్చిన పార్టీగా టీఆర్ఎస్ గత రెండు ఎన్నికల్లో (2014,2018) పోటీ చేసి అధికార పక్షంగా అసెంబ్లీలో వ్యవహరించింది. రెండో టర్మ్ లో బీఆర్ఎస్ కు ప్రతిపక్ష పార్టీయే లేని పరిస్థితి. 2014లో కాంగ్రెస్, టీడీపీలో మెజార్టీ ఎమ్మెల్యేలు అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో అధికార పార్టీ హోదాలో ఉన్న టీఆర్ఎస్ కు అసెంబ్లీలో ఎదురే లేని పరిస్థితి. అయితే శాసన మండలిలో మాత్రం విపక్షాల సభ్యులు ఎక్కువ ఉండటంతో ఆయా అంశాలపై ఎక్కువ సమయం చర్చ జరిగేది. కాని శాసనసభలో మాత్రం ఏకపక్ష చర్చ సాగేది. 2018లోను అదే పరిస్థితి. 2018లోను కాంగ్రెస్ ది అదే పరిస్థితి. రేవంత్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నేతలు ఆ ఎన్నికల్లో ఓడిపోగా, భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు వంటి నేతలు కొంత ప్రయత్నించినా అధికార పార్టీని నిలదీసే పరిస్థితి ఏ మాత్రం లేదు. టీడీపీ పూర్తిగా కనుమరుగయింది. వామపక్షాలదీ అదే పరిస్థితి. బీజేపీ ఒక్క సభ్యుడు మాత్రమే గెలిచినా, చివరకు వారి బలం ముగ్గురికి చేరుకుంది. కాని అధికార టీఆర్ఎస్ కు మాత్రం ఏ పార్టీ ఇబ్బంది పెట్టలేని పరిస్థితి ఉండేది. కాస్తో కూస్తో మిత్రపక్షంగా ఉన్న ఎం.ఐ.ఎం పార్టీనే ప్రజా సమస్యలపై, ఓల్డ్ సిటీ అభివృద్ధిపై కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉండేది. కాని ఈ దఫా 39 సభ్యులతో బీఆర్ఎస్ ప్రతిపక్షంగా ఉంది. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ను దూకుడుగా ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ దఫా అధికార పార్టీకి అసెంబ్లీలో కొంత ప్రతిఘటన పెద్ద ఎత్తున ఉండే అవకాశం ఉంది. అసెంబ్లీలో అధికారపార్టీ కాంగ్రెస్ స్పీడ్ కు బ్రేకులు తప్పవు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 అభ్యర్థులను గెలిపించి ఓటర్లు అసెంబ్లీకి పంపారు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అసెంబ్లీ సమావేశాల్లో ఆ పార్టీని ఎదుర్కోవడం అంత సులువేం కాదు. 39 మంది ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ గట్టి ప్రతిపక్ష పాత్ర పోషించే అవకాశం ఉంది. వీరితో పాటు 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 7 ఎం.ఐ.ఎం ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు సృష్టించే అవకాశాలు లేకపోలేదు.

### తొలిసారి ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీలో అడుగుపెట్టనున్న కేసీఆర్

ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా, మహబూబ్ నగర్, మెదక్, కరీంనగర్ స్థానాలకు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన

6లో

## లోక్‌సభలోకి ఆగంతకులు

- పార్లమెంట్‌లో కలర్ గ్యాస్ ప్రయోగం
- పార్లమెంట్ విజిటర్స్ పాస్‌ల జారీ రద్దు
- అఖిలపక్ష భేటీకి స్పీకర్ ఏర్పాట్లు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ పై దాడి జరిగి 22 ఏళ్లు పూర్తవుతున్నవేళ మరోసారి అలాంటి దాడులు చేస్తామని ఇప్పటికే ఖలిస్తాన్ ఉగ్రవాదులు హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ లో ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. లోక్ సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఎంపీలు చూస్తుండగానే ఓ ఇద్దరు అగంతకులు స్పీకర్ వెల్ లోకి దూకారు. ఈ పరిణామంతో లోక్ సభలో ఎంపీలు అవాక్కయ్యారు. భద్రత కోసం పరుగులు తీశారు. వెంటనే భద్రతా సిబ్బంది రంగంలోకి దిగి వారిని అరెస్టు చేసారు.ఉదయం 11 గంటలకు పార్లమెంట్ ఉభయసభలు ప్రారంభమయ్యాయి. కాసేపు కొనసాగిన తర్వాత 12 గంటల తర్వాత లోక్ సభలో అకస్మాత్తుగా కలకలం రేగింది. సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు స్పీకర్ వెల్ లోకి దూకారు. ఇందులో ఒకరు అక్కడే ఉన్న గ్యాస్ సిలెండర్లను ఓపెన్ చేశారు. అనంతరం సభ్యులు కూర్చునే బెంచీలపైకి దూకారు. ఈ పరిణామాలతో ఎంపీలు ఒక్కసారిగా భయాందోళనలకు గు పరుగులు పెట్టారు. విషయం తెలుసుకున్న సెక్యూరిటీ సిబ్బంది భారీ ఎత్తున మోహరించారు. కొత్త పార్లమెంట్ లో ఇలాంటి ఘటన జరగడం ఇదే తొలిసారి కావడంతో భద్రతా ఉల్లంఘనపై కేంద్రం సీరియస్ అవుతోంది. కొత్త పార్లమెంట్ లో భద్రతా పరంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు, అధునాతత పరిజ్ఞానంతో భద్రత కల్పిస్తున్నట్లు చెప్పుకుంటున్న తరుణంలో ఈ ఘటన కలకలం రేపుతోంది. ముఖ్యంగా పార్లమెంట్ భద్రతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. సందర్శకుల గ్యాలరీలోకి అనుమతించే వారి విషయంలో తగిన జాగ్రత్తలు

6లో

## ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల వరకూ ఉచిత చికిత్స

### - ఏపీ సీఎం జగన్ నిర్ణయం



అమరావతి (ప్రశ్న న్యూస్) వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా అందించాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఈ అంశంపై సమీక్ష నిర్వహించిన సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలన్నారు. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజునుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసిందని తెలిపారు. ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టామని ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసా ఇవ్వాల్సి ఉందన్నారు. ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుందని జగన్ తెలిపారు. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుందన్నారు. చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు రవాణా ఛార్జీల కింద రూ.300 చెల్లించాలని సీఎం ఆదేశించారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రోగులుగా గుర్తించిన వారికి ఆస్పత్రులకు వెళ్లేందుకు రూ.500లు ఇవ్వాలన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అన్నదానిపై రూపొందించిన వీడియోను అందరికీ పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్లకు అవసరమైన చోట క్వార్టర్లను

6లో

## ఇప్పుడు ఉంది అసలు ఆట

- కాంగ్రెస్‌వి సాధ్యం కాని హామీలు
- ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారో ఇప్పుడు చూస్తాం
- మంత్రి కేటీఆర్ కీలక కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. 2014 నుంచి టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలో ఉండగా తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి పాలైంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక కామెంట్స్

6లో

## ధరణిపై రేవంత్ సంచలన నిర్ణయం

- ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెంగాణలో భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం మార్గ దర్శకాలను ప్రతిపాదించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గతంలో వేసిన కోనేరు రంగారావు కమిటీ మాదిరిగానే ఈ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. భూమి సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా ఈ కమిటీ ప్రతిపాదనలను సూచించాలని పేర్కొన్నారు. ఈ కమిటీలో మంత్రులతోపాటు రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, భూ సంబంధిత చట్టాల్లో నిష్ణాతులు సభ్యులుగా ఉండాలని రేవంత్ రెడ్డి చెప్పారు. భూముల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ధరణి పోర్టల్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన డా.బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన సమీక్ష ముగిసింది. ధరణిపై లక్షల సంఖ్యలో కంప్లైంట్స్ ఉన్నాయని తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. సమస్యల పరిష్కారానికి మండల స్థాయి గ్రీవిన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు పూర్తి స్థాయిలో సేకరించి నివేదికలో పొందుపరచాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు

6లో

## నన్ను దెబ్బ కొట్టాలన్న వాళ్లకి ఎన్నో ఇబ్బందులు

### - మీ త్యాగం మర్చిపోను



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా అశాంతి, హింస, రాజకీయ వేధింపులు తలెత్తాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తనను ఇబ్బంది పెట్టేందుకు, తెలుగు దేశం పార్టీ నేతలను భయపెట్టేందుకు ప్రజలు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టారని అరెస్టులు చేసి జైలుకు పంపారని చంద్రబాబు అన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా అదరక బెదరక పార్టీ నేతలు, కార్యకర్తలు నిలబడ్డారని వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ప్రశాంతమైన కుప్పంలో వికృత రాజకీయాలతో ప్రజలను కూడా ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు అన్నారు. తన పర్యటనకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలపైనా కేసులు పెట్టి

6లో

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

- తెలంగాణకు తొలి దళిత స్పీకర్
- బీఆర్ఎస్ మద్దతుతో ఏకగ్రీవ ఎన్నిక
- కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నేపథ్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు సైతం మద్దతు ఇవ్వడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. బుధవారం (డిసెంబర్ 13) స్పీకర్ ఎన్నికకు నామినేషన్ల గడువు ముగిసే సమయానికి ఒకే ఒక నామినేషన్ రావడంతో ప్రసాద్ కుమార్ ఎన్నిక ఏకగ్రీవమైంది. గురువారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సభలో స్పీకర్ ఎన్నికపై ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటన చేయనున్నారు. అధికారిక ప్రకటన అనంతరం తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.సీఎం

6లో

## కిక్కిరిస్తున్న టీఎస్ఆర్టీసీ బస్సులు

### - రికార్డు స్థాయిలో ప్రయాణాలు నమోదు

6లో



## రాష్ట్రస్థాయిలో జరిగిన యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ

### కనబర్చిన సుమన్ జూనియర్ కళాశాల బాలికలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రస్థాయిలో జరిగిన యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సుమన్ జూనియర్ కళాశాల బాలికలు సుమన్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు నిహారిక, నిఖిత, స్పందన లు మిర్యాలగూడలో జరిగిన రాష్ట్రస్థాయిలో జరిగిన యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనారని, కలకత్తాలో ఈనెల డిసెంబర్ 18 నుండి 21 వరకు జరిగే అంతర్జాతీయ యోగా పోటీలలో పాల్గొంటారని మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ తెలియజేశారు, ఈ సందర్భంలో సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ విద్యార్థుల యొక్క ప్రతిభను కొని ఆడారు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తాను అని హామీ ఇచ్చారు. విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రమకుమారి, సుశీల పాటిల్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం

### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి లోని నల్లగండ్ల లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులతో ర్యాలీగా చేపట్టిన ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు విద్యార్థి దశ నుండే రోడ్ల పై వాహనాలలో ఎలా వెళ్లాలో, సిగ్నల్స్ ఎలా పాటించాలో, ఏ నియమాలు పాటిస్తే సురక్షితంగా ఇంటికి వెళ్ళగలుగుతాం,ఫోర్ వీలర్ లో వెళ్ళినప్పుడు విధిగా సీటు బెల్టు ధరించడం, టు వీలర్ లో వెళ్ళినప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం వంటి నియమాలు పాటిస్తే మన ప్రయాణం సురక్షితంగా జరుగుతుందని, ప్రతిఒక్కరూ విధిగా రోడ్డు నియమాలు పాటించాలని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. వాహనాల పై ప్రయాణం చేస్తున్నప్పుడు మద్యపానం సేవించి కానీ, అజాగ్రత్తగాని వెళ్లరాదని వాహనాలలో వెళ్ళినప్పుడు అన్ని పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, తనిఖీలలో దొరికితే వాహనాల యాజమానులకు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ, శేరిలింగంపల్లి డివిజన్ ఆధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రాంచందర్, స్కూల్ స్టాఫ్ %ఙ% టీచర్స్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో దివ్యాంగురాలి ప్రతిభ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో వెలమకన్న గ్రామానికి చెందిన దివ్యాంగురాలు కుమ్మరి శ్రీవాణి ప్రతిభ చాటింది. బుధవారం మెదక్ జిల్లా ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో దివ్యాంగురాలు కుమ్మరి శ్రీవాణి 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, షార్ట్ పుట్ ప్రథమ స్థానం, క్యారమ్స్ లో ద్వితీయ స్థానం లో గెలిచింది. కౌడిపల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆగమయ్య చదరంగంలో ద్వితీయ స్థానం, క్యారమ్స్ లో ద్వితీయ స్థానం బహుమతులు గెలుపొందారని పీఈటి రాజేందర్ తెలిపారు. దివ్యాంగురాలు ఆటల్లో తన ప్రతిభ వెలికితీయడంపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## మానవత్వం చాటుకున్న, విద్యార్థి టీ.శ్రీధర్ ను

### - సన్మానించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )**మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ,బీఎస్సీ రెండవ సం : చదువుతున్న టీ . శ్రీధర్ మానవత్వం చాటుకున్నారు .నవంబర్ నెల 23 తేదీన మెదక్ పట్టణం లోని ఎస్టి బాయ్స్ హాస్టల్ దగ్గర మధ్యాహ్నం 2-3 గంటల మద్యన( %జఆజశీ%) వివో ఫోన్ దొరికింది,దొరికిన ఫోన్ తీసుకొని నేరుగా కలెక్టరు కార్యాలయానికి మిత్రులతో కలసి వచ్చారు. కలెక్టర్ కార్యాలయం లో ఉన్న సిబ్బంది సాధారణ ఎన్నికల వల్ల అందుబాటులో లేకపోవడం తో వెను తిరిగి వెళ్ళిపోయారు .తిరిగి నవంబర్ 28 వ తేదీన మళ్ళీ మితులతో కలసి వచ్చారు .సిబ్బంది ఎలక్షన్ పనిలో నిమగ్నమయ్యారు. ఈ రోజు బుదవారం టీ శ్రీధర్ కలెక్టర్ కార్యాలయని కి వచ్చి ,తనకు దొరికిన ఫోన్ ను జిల్లా కలెక్టర్ కు అందచేశారు.ఎంతో ఉపయోగకరంగా ఓపికతో, మానవత్వం చాటుకున్న విద్యార్థి శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సన్మానం చేసి అభినందించారు. విద్యార్థి టీ .శ్రీధర్ , యువత అందరికీ ఆదర్శం అని కొనియాడారు. శ్రీధర్ కు దొరికిన ఫోన్ ను కలెక్టర్ పోలీస్ శాఖకు అందించి , దర్యాప్తు చేసి బాధితులకు అందించాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సాయం అందజేసిన సుహాసిని రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** అనారోగ్యంతో మృతి చెందిన కూరగాయల అంజమ్మ కుటుంబానికి స్వర్గీయ కిషన్ రెడ్డి భార్య రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి కిషన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 5వేల ఆర్థిక సహాయం చేశారు. మండల కేంద్రమైన కౌడిపల్లి కి చెందిన బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేయడమే కాకుండా ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద ప్రజలకు ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, గుడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కి అభినందనల వెల్లువ

### - జనం మెచ్చిన నేత ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది విజయం సాధించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నీ వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ,శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన మియాపూర్ డివిజన్ మయూరి నగర్ మహిళా మండలి సభ్యులు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ఫౌండర్ చైర్మన్ చంద్రిక ప్రసాద్, ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ వీణ, సెక్రటరీ పద్మ, శ్రీవల్లి ,స్వాతి లక్ష్మి, పుష్పలత, సర్వేశ్వరి ,సుబ్బలక్ష్మి, వైశాలి, మధురవాణి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

### డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని సంగయ్య పేట గ్రామానికి చెందిన కొల్చారం మండలం మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను వారిని పరమశించడానికి మరియు కొల్చారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జీ రాజు కుటుంబ సభ్యులను కూడా పరమార్శించడం జరిగింది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిలుమల సుహాసిరెడ్డి ఎంపీపీ స్వరూపా నరేందర్ రెడ్డి . మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్. ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దేవ నగర్ శేఖర్ . సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. కొంగోడు మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య పటేల్. మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్. కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆశ నగర్ శ్రీశైలం. సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్యా నాయక్. వరిగంతం సర్పంచ్ ఉమారాణి శ్రీకాంత్. ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాజు. మండల బీసీ సెల్ నాయకులు రవీందర్ గౌడ్. కిసాన్ సేల్ అధ్యక్షులు అర్చనపల్లి శ్రీరాములు. విజయ్ గౌడ్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చే గువేరా సినిమాను ఆదరించండి

### - మీడియా సమావేశంలో సినిమా దర్శకుడు సభవత్ నాయక్ ,యూత్ ఐకాన్ వినయ్ కుమార్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో డిసెంబర్ 15 వ తేదీన దాదాపు 100 థియేటర్ల లో రిలీజ్ అవుతున్న చేగువేరా జీవిత ఆధారంగా తీసిన చిత్రం చే లాంగ్ లీవ్ సినిమా హైదరాబాదులోని సుందరయ్య భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో సినిమా పోస్టర్ ఆవిష్కరించిన సినిమా దర్శకుడు సభవత్ నాయక్, యూత్ ఐకాన్ వినయ్ కుమార్, ఈ సందర్భంగా సినిమా దర్శకుడు మరియు నిర్మాత అయినటువంటి సభవత్ నాయక్ మాట్లాడుతూ చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తీసిన చిత్రం చే లాంగ్ లీవ్ ఈ చిత్రంలో చేగువేరా పూర్తి స్థాయి లో తన జీవితం అంతా కూడా కథ రూపంలో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ఈ సినిమా ప్రతి ఒక్కరు వీక్షించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. యూత్ ఐకాన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ మన భారతదేశంలో మొట్టమొదటిసారి చేగువేరా సినిమా తీయడం నిజంగా అభినందనీయమని అన్నారు. ప్రపంచంలోనే యువతకు ఆదర్శమైన వ్యక్తి చేగువేరా అని అలాంటి వ్యక్తి గురించి సినిమా రూపంలో చూపెట్టడం చాలా సంతోషదగ్గ విషయం ఈ సినిమా ద్వారా యువత చేగువేరా గురించి తెలుసుకోవడానికి చేసిన ప్రయత్నం అద్భుతం ఈ చేగువేరా లాంగ్ లివ్ సినిమాను విద్యార్థులు , యువత , ప్రజలు ప్రతి ఒక్కరు ఈ సినిమాను వీక్షించి విజయవంతం చేయవలసిందిగా వినయ్ కుమార్ కోరారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ లోని సాయి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా పడిపూజ లో తెలంగాణ టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకొని దండం పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి స్వామి, గౌతమ్ కన్నె స్వామి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య బిడ్డల తో ఎలా బతకాలి మాకు దిక్కెవరు.?



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి, సిరికొండ మండల కేంద్రంలో ఆటో యూనియన్ వారు నిరసన వ్యక్తం చేశారు ఆటో ర్యాలీ వాల్గోట్ వెళ్లే దారిలోనున్న కమాన్ వద్ద నుంచి నిజామాబాద్ వెళ్లే కమాన్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ ల మీద స్పష్టత కొరకు ఒక్కొక్కటి అమలుపరుస్తున్నారు. ఆ అమలుపరిచినటువంటి ఒక గ్యారెంటీ ఏమిటంటే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణమని అమలులోకి తెచ్చారు. అప్పుడే అంతా మంచిదే అనుకున్న కాని దిన సరి కూలీగా ఆటోలు నడుపుతూ బతుకుతున్న ఆటో వాళ్ళు ఇప్పుడు మహిళలు ఆటో ఎక్కక పోవడం ఆటోలన్నీ ఇంటి నుండి మెయిన్ రోడ్డుకు వచ్చి నిలబడితే ఒక్కరు కూడా ఎక్కకపోవడం వలన మా బతుకులు రోడ్డున పడ్డాయి మేము కూడా మీకు ఓటేసం ఆ ఓటేసుడే తప్పయిందా సీఎం రేవంత్ రెడ్డి అని ప్రశ్నిస్తున్నారు. ధర్పల్లి లో ఆటో ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వారు మాట్లాడుతూ అయ్యా మాకు ఏమి ఇచ్చావు ఆడవారికి బస్సుని ఇచ్చావు మాకు చిప్పని ఇచ్చావు మేము అడుక్క తిందాం అన్న మాకు ఎవరూ పెట్టరేమో అని చింతిస్తున్నాం. అందుకే సీఎం రేవంత్ రెడ్డి కి విన్నవించేది ఏమిటంటే మాకు నెలకు 20 వేల శాలరీ ఇచ్చి ఏదైనా పని చూపండి మేము పనిచేసుకొని బతుకుతాం బస్సుల లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చాలా మంచిదే కానీ మా నోట్లో మన్ను పడుతుంది మా భార్య బిడ్డలతో మేము ఎలా బతకాలి ఇలాగా జరిగితే మాకు దిక్కెవరు అని వారు అంటున్నారు.

## నానీల సుగంధం కవిత్వ ఆవిష్కరణ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) నానీలు రాయడంలో చాలా మంది సీనియర్ కవులకంటే కూడా శక్తివంతంగా ఆదినారాయణ వర్ణించాడని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ అధ్యక్షులు ఆచార్య ఎన్. గోపి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ అండ్ సాహితీ జిగీష సాహితీ సంస్కృతి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నాడు డా. గిన్నారపు ఆదినారాయణ రచించిన నానీల సుగంధం కవిత్వ సంపుటిని ఆవిష్కరణ, అంకితోత్సవ సభ రవీంద్ర భారతి మినీ సమావేశ మందిరంలో జరిగింది. డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పుస్తకాన్ని తన గురువు హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ధార్ల వెంకటేశ్వరరావుకి అంకితం ఇచ్చారు. ఈ సమావేశంలో ఆచార్య ఎన్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని నానీల సుగంధం కవిత్వాన్నీ, ఆ ప్రక్రియను సోదాహరణంగా వివరించారు. తాను రాసిన కొన్ని నానీలతో పాటు ఆదినారాయణ నానీలను ఆయన విశ్లేషించారు. ఇంతవరకు వచ్చిన మొదటి 50 పుస్తకాల్లో ఆదినారాయణ పుస్తకం ఒకటిగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు, పుస్తకాన్ని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు ఎం దేవేంద్ర సమీక్షించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ ఎస్ చంద్రయ్య పుస్తకంపై మాట్లాడారు. ఈ సమావేశంలో గ్రంథకర్త డాక్టర్ ఆదినారాయణ, కృతి స్వీకర్త ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తనకు అంకితం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో విశిష్ట అతిథిగా సాహితి జిగీష కార్యదర్శి, పూర్వ ప్రిన్సిపాల్ డా.పి.లలితవాణి, సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ ఆచార్య పిల్లలమర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో కొత్త ప్యూరిఫై వాటర్ ఫిల్టర్

### ఓపెనింగ్ చేసిన ఆలయ కమిటీ అధ్యక్షులు ఓడ్నాల శ్రీనివాస్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని అయ్యప్ప దేవాలయంలో ఆడెపు నరేందర్ స్వామి హెచ్డిఎఫ్సి బ్యాంకు మేనేజర్ పెద్ద పెల్లి వాస్తవ్యులు అయ్యప్ప దేవాలయంలో ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ అయ్యప్ప భక్తుల కోసం 60 వేల రూపాయలు ఖర్చుపెట్టి అయ్యప్ప దేవాలయంలో పెట్టించినారు అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు.ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులందరూ నరేందర్ స్వామి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఓ డ్నాల శ్రీనివాస్ భద్రయ్య గురుస్వామి ఆలయ పూజారి నాగేశ్వర్ శర్మ మందల సత్యనారాయణ రెడ్డి మలుక రామారావు ఐలయ్య జగదీష్ జక్కుల చందు జేజి బాబు తదితరులు పాల్గొన్నారు

# తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్న మైనంపల్లి రోహిత్ రావు



**అంబర్ పేట( ప్రశ్న న్యూస్)** ప్రజా నౌక పత్రిక విలేఖరి శ్రీనివాస్ రెడ్డి పై దౌర్జన్యం చేసిన కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీజేఎస్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని చెప్పడం సంతోషమని, సాక్షాత్తు సచివాలయంలోని జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డి పై మైనంపల్లి రోహిత్ రెడ్డి చంపేస్తా అనడం నీ అంతు చూస్తాం అనడం ఇంతవరకు సబమని అన్నారు. ప్రశ్నించే గొంతుకలపై గత ప్రభుత్వం ఎన్నో నిర్బంధ కేసులను పెట్టిన పత్రికా విలేకరులు ఎక్కడ భయపడకుండా తమ వృత్తిపరంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వ వ్యతిరేక పనులను ప్రజలకు తెలియజేస్తూ నా సమయంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టిన కూడా ప్రశ్నించే గొంతు కోలను అణిచివేసిన జర్నలిస్టు ఎక్కడ భయపడలేదని కొత్తగా అసెంబ్లీకి ఎన్నికైన మైనంపల్లి రోహిత్ రావు తండ్రికి తగ్గ తనయుడుని అనిపించుకోవడం కోసం సాక్షాత్తు సీఎం చాంబర్ ముందే జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి గల్లా పట్టుకొని నీ అంతు చూస్తా అనడం ఎంతవరకు సమంజసమని సద్దాం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మైనంపల్లి రోహిత్ పై చర్యలు తీసుకోవాలని లేకపోతే మహాత్మ జ్యోతిరావు పూలే భవన్ నీ టీజేఎస్ఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని సద్దాం తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో టీజేఎస్ ఎస్ తరపున రోహిత్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తామని జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా సద్దాం డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడి చేసిన బెదిరించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలోనే సుప్రీంకోర్టు కూడా గైడ్లైన్స్ చెప్పిన సంగతి అందరికీ తెలిసిందేనని రోహిత్ రావు పై తక్షణమే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



### అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాం రెడ్డి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి పడి పూజ లో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ.దాదాపు 30 సంవత్సరాల నుండి మా సోదరుడు అనిల్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రతి సంవత్సరం ఈరోజు పడి పూజ నిర్వహించడం జరుగుతుంది, అయ్యప్ప స్వామి వారి కృపతో ప్రజలందరు సుఖ సంతోషలతో ఎల్లప్పుడు ఉండాలని, కోరుకుంటున్నాను, అన్నారు ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి కృప తో ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలి.

అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని రాం రెడ్డి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి పడి పూజ లో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ.దాదాపు 30 సంవత్సరాల నుండి మా సోదరుడు అనిల్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రతి సంవత్సరం ఈరోజు పడి పూజ నిర్వహించడం జరుగుతుంది, అయ్యప్ప స్వామి వారి కృపతో ప్రజలందరు సుఖ సంతోషలతో ఎల్లప్పుడు ఉండాలని, కోరుకుంటున్నాను, అన్నారు ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు : కమిషనర్ సుధీర్ బాబు

### – శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు – సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**హైదరాబాద్ క్రైమ్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రాచకొండ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సుధీర్ బాబు నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది కమిషనర్ కి పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాచకొండలో పని చేస్తున్న డీసీపీ, ఏసీపీ మరియు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తన సమర్థత మీద నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలిపారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా మరియు నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల వంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తామని, త్వరిత గతిన నేరనిరూపణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సివిల్, ఏఆర్, బెటాలియన్, ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలను సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని





తెలిపారు.గతంలో రాచకొండ అదనపు కమిషనర్ గా పని చేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉందని, మూడు కమిషనరేట్లతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని, ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. నేరాలను అరికట్టడంలో అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దృష్టి సారిస్తామని ప్రత్యేకంగా పేర్కొన్నారు.భూ సంబంధ నేరాలపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తామని, రౌడీ షీటర్స్ పై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అవసరం అయితే రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సలహాలు కూడా తీసుకుంటామని, నిబద్దత తో పనిచేస్తున్న అధికారులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రజలు నేర భయం లేకుండా ఉండాలంటే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాచకొండ అడిషనల్ సీపీ తరుణ్ జోషి, మల్కాజిగిరి డిసిపి ధరావత్ జానకి ,మహేశ్వరం డిసిపి శ్రీనివాస్, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథన్ ,రోడ్ సేఫ్టీ డిసిపి శ్రీ బాలా, డీసీపీ క్రైమ్స్ అరవింద్, డీసీపీ అడ్మిన్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## దేవతలగుట్ట అభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే సబిత



భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో మహేశ్వరం నియోజక వర్గం ఎంఎల్ఏగా ఘన విజయం సాధించిన సభితా ఇంద్రారెడ్డిని బాలాపూర్ మండల కేంద్రం పరిధిలోని దేవతలగుట్ట ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తలు మందాడి శివారెడ్డి, రాజురెడ్డి, గణేష్, బాలపూర్ గణేష్ ఉత్సవ సమితి అద్యక్షులు కళ్ళెం నిరంజన్ రెడ్డి,మాధవరెడ్డి తదితరులు మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుఛ్చాన్ని అందించి అభినందించారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన మహేశ్వరం నియోజకవర్గ ఎంఎల్ఏ సభితారెడ్డిని దేవతలగుట్ట అభివృద్ధికి సహకరించాలని కోరగా సభితామ్మ స్పందించి దేవతలగుట్టను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని, గుట్టపైకి విద్యుత్తు లైన్ వేసి విద్యుత్తు లైట్ల వెలుగులు విరజిమ్మేలా తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇక గుట్టపైకి వెళ్ళేందుకు భక్తులకు ఎదురవుచున్న సమస్యలను పరిష్కరించి రోడ్డును వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుచున్నారు.

## శబరిమలై దర్శనానికి 20 గంటల సమయం

**తిరువనంతపురం :** శబరిమలలో యాత్రికుల రద్దీతో అయ్యప్ప స్వామి దర్శనానికి సుమారు 20 గంటలకు పైగా సమయం పడుతోంది. దీంతో అయ్యప్ప భక్తులలో ఆందోళన మొదలైంది..గడిచిన ఐదు రోజులుగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. రద్దీని అంచనా వేయడంలో, ఏర్పాట్లవిషయంలోనూ తప్పుగా నిర్వహించడంపై ప్రతిపక్షాలు కేరళ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా తిరువనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. శబరిమలలో సరైన సౌకర్యాలు కల్పించడంలోరాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని ఆరోపిస్తూ బీజేపీ ఆందోళనకు దిగింది. రోజుకు శబరిమలకు లక్ష మంది భక్తులు చేరుకుంటుండటం. సరైన సౌకర్యాలు కల్పించడం లేదని బీజేపీ ఆరోపిస్తుంది. కిలోమీటర్లవాహనాలు నిలిచిపోయాయి. బీజేపీ శ్రేణులపై వాటర్ క్యానన్లతో అడ్డుకుంటున్నారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చిన కొందరు భక్తులు అయ్యప్పను దర్శించుకోకుండానే వెనుదిరుగుతున్నారు. రద్దీకితగిన ఏర్పాట్లు చేయలేదని బీజేపీ చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసులకు, బీజేపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరగగా బీజేపీ నేతలను అడ్డుకునేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.కాగా.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. ఆలయంలో రద్దీని నియంత్రించడానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నారని దేవదాయ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు.నిర్దేశిత ప్రవేశ మార్గాలు కాకుండా వివిధ ప్రాంతాల గుండా భక్తులు కొండపైకి ఎక్కుతున్నారు. యాత్రికులను వెంబడించి పట్టుకోలేమనీ, కానీ ఇప్పుడు పరిస్థితులు అదుపులోకి వచ్చాయన్నారు. ఈఅంశాన్ని రాజకీయం చేయవద్దనీ, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి సహకరించాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది.కొట్టాయం ? శబరిమల సన్నాహాలకు డబ్బు అడ్డంకి కాదని,యాత్రకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అలాగే శబరిమల అభివృద్ధికి 220 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. రోజుకు 1.20 లక్షలమంది భక్తులు దర్శించుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారటు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్న దృష్ట్యా.. దర్శన సమయాన్ని మరో గంట పెంచాలని అధికారులునిర్ణయించారు.

## సింహాచలంలో పోలిపాడ్యమి ఉత్సవం

**సింహాచలం :** బుధవారం ఉదయం సింహాద్రి నాధుని పుష్కరిణిలో పోలిపాడ్యమి ఉత్సవం జరిగింది. తెల్లవారుజాము నుండి భక్తులతో పుష్కరిణి పోటెత్తింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా దేవస్థానం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసారు. పుష్కరిణిలో అరటి డో ప్పలతో దీపాలను వొదిలి భక్తులు తమ కోర్కెలు తీర్చు కున్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేసారు. వరహ పుష్కరిణి భక్తిశ్రద్ధలతో మారుమోగింది.

## చిన్న వ్యాపారుల సంక్షేమ సంఘం

### – జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి

**నంద్యాల** చిన్న వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ ,అధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా అధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశం లో ఏకగ్రీవం గా తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 18/12/2023 వ తేది సోమవారము శోభ లాడ్జి ప్రక్కన ,సిటీ కేబుల్ ఆఫీస్ వద్ద గల చిన్న వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాయంలో నంద్యాల జిల్లా మహా సభ నిర్వహించు కొనుటకు నిర్ణయం తీసుకోవడం జరిగినది.కావున నంద్యాల పట్టణము లోని చిరు వ్యాపారులు అనగా ,తోపుడు బండ్లు పై వ్యాపారం చేసుకొనువారు, , బుట్టలు పైన వ్యాపారం చేయువారు మరియు ఫుట్ పాత్ ల పై వ్యాపారం చేసుకోను చిరు వ్యాపారులు అందరూ కూడా చిన్న వ్యాపారులే కావున వీరందరూ ఎక్కువ సంఖ్య లో హాజరై మహా సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.మన చిరు వ్యాపారుల అనేక సమస్యల పరిష్కారం కోసం మన ఐక్యత చాలా అవసరం.రోజువారీ గేట్లు ఎత్తివేత,,వడ్డీలేని రుణాలను మంజూరు చేసుకోవడం, చిరువ్యాపారులు గౌరవంగా వ్యాపారం చేసుకునే విధముగా ప్రభుత్వ స్థలం కేటాయించడం,,మరియు సొంత ఇండ్లు లేని వారికి ప్రభుత్వం చే ఇండ్లు కట్టించుకో వడం తదితర సమస్యలు సాధించుకోవాలని మన చిరు వ్యాపారులు అందరూ ఇక్యమత్యం తో ఉంటే సాడించుకోవచ్చు.కావున పైన తెలిపిన అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ సంఖ్య లో హాజరై మహా సభను జయప్రదం చేయాలని కోరారు....ఈ కార్య క్రమం లో అధ్యక్షుడు,సత్యనారాయణ గుప్తా, అధ్యక్షులు ఆకుమల్ల రహీమ్, ప్రధాన కార్యదర్శి మదార్ వలి, కోశాధికారి నారాయణ,ఉపాధ్యక్షులు సంజీవ రాజు, సభ్యులు నబిరసూల్, మోడిన్ , తిరుమలేశు,ఆటోనగర్ వాసు,ఔ ఉ ా ా కాలనీసాయి , ఆచారి ,రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో కుప్పల కూలిన కల్వర్టు?

### – వాహనాలు రాకపోకలకు అంతరాయం

**తిరుపతి** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలం ఎన్టీఆర్ నగర్ సమీపంలో చెన్నై శ్రీకాళహస్తి రహదారిపై నిర్మించిన పంట పొలాలకు పోయే కల్వర్టు బువారం తెల్లవారుజామున కుప్ప కూలింది. ఓవైపు తుఫాను దాటికి బీటలు వారగా మరోవైపు నిత్యం భారీ వాహనాలు వందల సంఖ్యలో కల్వర్టుపై నుండి ప్రయాణించడంతో కల్వర్టు కుంగినట్లు సమాచారం. ఈ దారి గుండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఈ కల్వర్టు మరమ్మతులు చేసి ప్రయాణానికి అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వం మారింది

### – ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది

### – పట్టింపులేని అధికారులపై అనేక అనుమానాలు





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం పట్టణానికి చెందిన కొందరు బర్మాక్యాంప్ ఏరియాలో ఉన్న రూ.కోట్ల విలువైన భూమికి ఎసరు పెట్టారు. అయితే తెలంగాణలో ప్రభుత్వ మార్పిడి తర్వాత కొత్తగూడెంలో కొందరు మళ్ళీ తమ దందా మొదలు పెట్టారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సుమారు 2 ఎకరాల భూమిని కబ్జా చేసి గదులు నిర్మిస్తున్న వారికి ఈ నాయకులు అండగా నిలవగా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తమవంతు తోడ్పాటునిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. చుట్టుపక్కల ఉన్న పిచ్చి చెట్లను అడ్డుగా ఉంచుకొని గదులు నిర్మించి ఆ స్థలాన్ని ఆక్రమించడానికి సిద్ధమయ్యారు. దాదాపు రూ.5 కోట్ల విలువ చేసే రెండు ఎకరాలను కబ్జా చేస్తున్న ఈ కబ్జాకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అనుమతి లేకుండా కట్టడాలు కట్టడమే నేరం అనుకుంటే ఈ ఘటనలో ఏకంగా ప్రభుత్వం ఫెన్సింగ్ వేసి కాపాడుతున్న భూమికే ఎసరు పెట్టారు. కాగా ఈ కబ్జా వ్యవహారంపై కొత్తగూడెం తహసీల్దార్ ను వివరణ అడగగా కబ్జా చేసిన నిర్మించిన కట్టడాలను కూలగొట్టి ఆ స్థలాన్ని కాపాడతామని అన్నారు

# డ్రగ్స్ ముఠాలకు శ్రీనివాసరెడ్డి వార్నింగ్

**హైదరాబాద్ :** డ్రగ్స్ ముఠాలకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరాముఠాల కార్యకలాపాలను సహించేది లేదన్నారు. హైదరాబాద్ నూతన సీపీగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పబ్స్, రెస్టారెంట్లు, ఫామ్‌హౌస్ యజమానులు...డ్రగ్స్ వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలు సరఫరాను బంద్ చేయాలని, డ్రగ్స్ ను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సినీ పరిశ్రమలోని వారు కూడా డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిసిందని వారు మారాలని సీపీ సూచించారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ మూలాలుంటే సహించేది లేదని, దీనిపై సినీ రంగానికి చెందిన పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో విధులు నిర్వహించడం సవాళ్లతో కూడుకున్నదన్నారు శ్రీనివాస్ రెడ్డి. డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు శ్రీనివాస్ రెడ్డి. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తన మార్క్ పాలన చూపించే ప్రయత్నం చేస్తున్నారు. పనిలో పనిగా డ్రగ్స్ వ్యవహారం పైన రేవంత్ ఫోకస్ చేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ దందా తెలంగాణలో జరగడానికి వీల్లేదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు ఏం అవసరమో అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ మేరకు నార్కోటిక్ బ్యూరోకు సందీప్ శాండిల్యను డైరెక్టర్ గా నియమించారు. 2017లో టాలీవుడ్‌లో డ్రగ్స్ కేసు భారీగా ప్రకంపనలు రేపింది. గతంలో టాలీవుడ్‌ను డ్రగ్స్‌తో షేక్ చేసిన కెల్విన్ ను పోలీసులు పట్టుకోవడంతో సినీ తారల పేర్లు ఒక్కొక్కటిగా బయటకొచ్చాయి. ఈ కేసుపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సిట్ నియమించి విచారణ చేపట్టారు. రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాధ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ సహా పలువురు సెలబ్రిటీలను విచారించి..వారి నుంచి గోళ్లు, వెంట్రుకల నమూనాలను సేకరించారు. మొత్తం 12 కేసులు నమోదుచేసిన పోలీసులు 7 చార్జిషీట్లు వారిపై అప్పట్లో దాఖలు చేశారు. దర్యాప్తులో భాగంగా అప్పటి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో టాలీవుడ్‌కు చెందిన అనేక మందిని విచారించి.. వారి వాంగ్మూలం నమోదు చేశారు. డ్రగ్స్ వాడుతున్నదీ, లేనిదీ శాస్త్రీయంగా నిర్ధారించేందుకు వీరందరి గోళ్లు, వెంట్రుకలు సేకరించి ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. అన్ని కోణాల్లో దర్యాప్తుతో పాటు సాక్షులనూ విచారించారు. దాదాపు మూడేళ్లపాటు దర్యాప్తు చేసినా మత్తుమందుల వాడకంపై ప్రాథమిక ఆధారాలూ లభించలేదు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు ముగిసిన తరుణంలో అకస్మాత్తుగా ఈడీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంపై మళ్లీ కొత్తగా సినీ ప్రముఖులపై కేసు నమోదు చేశారు. డ్రగ్స్ దిగుమతితో పాటు విదేశాలకు నిధుల మళ్లింపు కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. దీనిలో భాగంగా తెలుగు సినీ పరిశ్రమకు చెందిన హీరో రవితేజ, ఛార్మీ, రకుల్ ప్రీత్ సింగ్, రానా, పూరి జగన్నాధ్, నవదీప్, తరుణ్, తనీష్, సుబ్బరాజు, ముమైత్ ఖాన్ వంటి వారిలో 12మందిని విచారించారు.

# ఎంపీ సీఎంగా మోహన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

**భోపాల్ :** మధ్యప్రదేశ్‌లో సర్కారు కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్‌ప్రమాణస్వీకారం చేశారు. భోపాల్‌లోని లాల్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుబాయి పటేల్...మోహన్ యాదవ్ చేత ప్రమాణం చేయించారు. ఉపముఖ్యమంత్రులుగా రాజేంద్ర శుక్లా, జగదీశ్ దేవ్‌రా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార వేడుకకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, యోగి ఆదిత్య నాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిండే, మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, పలువురు బీజేపీ నేతలు హాజరయ్యారు.

**తండ్రి పూనమ్‌చంద్ చాయ్ వాలా** మోహన్ యాదవ్ తండ్రి పూనమ్‌చంద్ యాదవ్ కు ఐదుగురు సంతానం. వ్యవసాయ కుటుంబానికి చెందిన మోహన్ యాదవ్ అందరికి కంటే చిన్నవాడు. పూనమ్‌చంద్ మాలిపురలో చాయ్ దుకాణం నిర్వహించేవారు. ఆర్థిక పరిస్థితి అంతంతే ఉన్నప్పటికీ అందర్నీ ఉన్నత చదువులు చదివించినట్లు మోహన్ యాదవ్ కుమార్తె డా.ఆకాంక్ష తెలిపారు.

సామాన్య కుటుంబ నేపథ్యమున్న తమ తండ్రిని పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రిగా ప్రకటించడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. విద్యార్థి నేతగా రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన మోహన్ యాదవ్.. రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టారు. 230 స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ అఖండ విజయం సాధించింది. కాషాయ పార్టీ 163 స్థానాలు దక్కించుకోగా.. కాంగ్రెస్ 66 స్థానాలకు పరిమితమైంది. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన మోహన్ యాదవ్, మార్చి 25, 1965న ఉజ్జయినిలో జన్మించారు. స్థానిక మాధవ్ సైన్స్ కాలేజీలో విద్యార్థి సంఘ కార్యదర్శిగా 1982లో ఎన్నికయ్యారు. 1984లో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తో సత్సంబంధాలున్నాయి. పక్కా హిందుత్వ వాది. కర్రసాము, కత్తి విన్యాసాల్లోనూ సిద్ధహస్తుడు. 1991లో ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా ఎంపికయ్యారు. పార్టీలో యువమోర్చాతోపాటు పలు కీలక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. బీఎస్సీ, ఎల్ఎల్‌బీ, ఎంబీఏతోపాటు పీహెచ్‌డీ చేశారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వంపై మీడియా ఆలోచనాధోరణి అనే థీసిస్‌ను ఎంచుకున్న ఆయన, 2008లో దాన్ని పూర్తిచేశారు.

**మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపు** 2004 నుంచి 2010 వరకు ఉజ్జయిని డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా పని చేశారు. 2011 నుంచి 13 వరకు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర రెజ్లింగ్, ఒలింపిక్ అసోసియేషన్‌లలోనూ మోహన్ యాదవ్ చురుకుగా వ్యవహరించారు. 2013లో తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2018 ఎన్నికల్లో నెగ్గి, మరోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2020లో శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రివర్గంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజా ఎన్నికల్లో దక్షిణ ఉజ్జయిని నుంచి పోటీ చేసి...మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. హ్యాట్రిక్ విజయంతో ప్రత్యేక గుర్తింపు సాధించారు

# వైసీపీలో క్లియరెన్స్ సేల్

**విజయవాడ :** ధికారం పోవడం ఖాయమని తేలడంతో కేబినెట్ సమావేశాల్లో భూములను హోల్ సేల్‌గా క్లియరెన్స్ సేల్ మొదలు పెట్టారని ఏపీ సర్కార్‌పై జనసేన నేత నాదెండ్ల మనోహర్ తీవ్ర విమర్శలు చేశారు. గత నవంబర్ మూడో తేదీన జరిగిన కేబినెట్ భేటీలో కొన్ని కంపెనీలకు విచిత్రమైన ప్యాకేజీలు ప్రకటించాన్నారు.

దుకాణం మూసేసే ముందు క్లియరెన్స్ సేల్స్ పెట్టినట్టు.. వైఎస్ జగన్ కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాల పేరుతో జగన్ క్లియరెన్స్ సేల్స్ మొదలు పెట్టారని విమర్శలు గుప్పించారు. కృష్ణపట్నం అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టును మేం కట్టలేమని అనిల్ అంబానీకి చెందిన రిలయెన్స్ సంస్థ ప్రతినిధులు లేఖ రాశారు. 2600 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పేస్తామని అనిల్ అంబానీ సంస్థ చెప్పేసింది. కానీ, సడెన్‌గా అదే అనిల్ అంబానీ సంస్థకు ఆ భూములని కట్టబెట్టారు. ఏం క్విడ్ ప్రో కో జరిగిందని ఈ భూములను తిరిగి అనిల్ అంబానీకి కట్టబెట్టారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. నియోజన్ ప్రాపర్టీ సంస్థ అపెరల్ పార్కు ఏర్పాటు చేస్తామంటే సుమారు 300 ఎకరాల్లో వైఎస్ హయాంలో భూములు కేటాయించారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ భూములు తిరిగి ఇచ్చేయమని వైఎస్ జగన్ వెంటపడ్డారు.

వాళ్లు కోర్టుకెళ్లారు. అపెరల్ పార్క్‌గా కాకుండా ఇతర జనరల్ ఇంజనీరింగ్ అవసరాల కోసం కేటాయించాలని అదే సంస్థ కోరింది. అపెరల్ పార్క్ అయితే చాలా మంది మహిళలకు ఉపాధి లభించేది. జనరల్ ఇంజనీరింగ్ అనే పేరుతో భూములు కేటాయించడం వల్ల ఉపాధి అవకాశాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. కానీ, జగన్ అవేవీ పట్టించుకోకుండా భూములను కట్టబెట్టేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్ఐపీసీ ఒప్పుకోకున్నా.. తిరస్కరించినా.. సీఎం నేతృత్వంలోని ఎస్ఐపీబీ మాత్రం ఆమోదించిందన్నారు. అప్పటి భూమి విలువ ఎంతుంది..? ఇప్పుడు భూముల విలువ ఎంతుంది..? ఈ రెండు సంస్థలకు భూములను అప్పగిస్తూ సేల్ డీడ్ చేయడం వెనుకున్న మతలబేంటీ..? అని నిలదీశారు.. ఇదే సమయంలో మేం ప్రభుత్వంలోకి రాగానే వీటిని పరిశీలిస్తాం అని ప్రకటించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని సీఎం వైఎస్ జగన్ చెప్పుకుంటూ వచ్చారు. పరిశ్రమల కోసం వైఎస్ నాడు ఎస్ఈజెడ్ లు ఏర్పాటు చేశారు. పెట్టుబడులను వైఎస్సార్ ప్రోత్సహించారు. కానీ, వైఎస్ తనయుడైన జగన్ ఆ భూముల విషయంలో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# టీటీడీ నిధుల మళ్లింపుపై హైకోర్టు స్టే

**విజయవాడ :** తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను తిరుపతిలో రహదారులు, పారిశుద్ధ్యం కోసం మళ్లించడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. టీటీడీ నిధులు తిరుపతి కార్పొరేషన్‌కు మళ్లిస్తున్నారంటూ బీజేపీ నేత భానుప్రకాశ్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు . దీనిపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. టీటీడీ చర్యలు దేవాదాయ చట్టం సెక్షన్ 111కు విరుద్ధమని.. రూ. వంద కోట్లు శ్రీవారి సొమ్ము తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు మళ్లించారని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. గతంలో ఎప్పుడూ తితిదే నిధులు మళ్లించలేదన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం పారిశుద్ధ్య పనులకు నిధులు విడుదల చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. టెండర్ ప్రక్రియ కొనసాగించుకోవచ్చు కానీ నిధులు మాత్రం విడుదల చేయవద్దని స్పష్టం చేసింది. రెండు వారాల్ గా కౌంటర్ దాఖలు చేయాలని టీటీడీ , తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా పడింది .తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను తిరుపతి కార్పొరేషన్‌లోని రోడ్లు, కాలనీల పారిశుద్ధ్యం పనులకు వినియోగించాలని ఇటీవల నిర్ణయించారు. ఏటా రూ.100 కోట్లు ఖర్చు చేసేందుకు ఈవో ఆమెదం తెలుపుతూ పనుల నిర్వహణకు టెండర్లు పిలిచారు. పారిశుద్ధ్య పనులు నిమిత్తం ఈ ఏడాది నవంబరు 22న టెండర్ నోటిఫికేషన్ ఇచ్చారు. బిడ్లు స్వీకరించేందుకు డిసెంబరు 7ను చివరి తేదీగా పేర్కొన్నారు. డిసెంబర్ 16న జరిగే బోర్డు మీటింగ్‌లో బిడ్లు ఖరారు చేసే అవకాశం ఉంది. వెంటనే ఈ ప్రక్రియను నిలిపివేయాలని భానుప్రకాష్ రెడ్డి హైకోర్టు ను ఆశ్రయించారు. గతంలోనూ ఇలాంటి ఆదేశాలు ఇచ్చి కోర్టులో పిల్ దాఖలు కావడంతో ఉపసంహరించుకున్న టీటీడీ .భక్తులు ఇచ్చే కానుకలు, నిధులపై ఆధారపడి టీటీడీని నిర్వహిస్తున్నారు. దేవదాయ చట్టంలోని సెక్షన్ 111ను అనుసరించి నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. టీటీడీ నిర్వహణ, భక్తుల సంక్షేమం, హిందూ ధర్మం కోసమే సొమ్మును వినియోగించాలి. ఇతర అవసరాలకు మళ్లించడానికి వీల్లేదు. తిరుపతి నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే 200 అడుగుల రహదారి సుందరీకరణ, లైటింగ్ ఏర్పాటు కోసం టీటీడీకి చెందిన రూ.10 కోట్లు విడుదలకు గతంలో ఈవో అనుమతివ్వగా హైకోర్టులో పిల్ దాఖలైంది. వ్యాజ్యంలో పెండింగ్‌లో ఉండగానే ఈ నిర్ణయాన్ని టీటీడీ ఉపసంహరించుకుంది. ఈ క్రమంలో నిధుల విడుదలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో టీటీడీ ఏం చేయబోతోందన్న ఆసక్తి ఏర్పడింది. గతంలో ఒక శాతం టీటీడీ నిధుల్ని తిరుపతి అభివృద్ధికి కేటాయించాలన్న తీర్మానాన్ని చేశారు. రాజకీయ దుమారం రేగడంతో ప్రభుత్వం అంగీకరించలేదు. దొడ్డిదోవన ఇలా ఖర్చు పెడుతున్నారన్న విమర్శలు విపక్షాలు చేస్తున్నాయి.

# గ్రూప్-2తో పాటే 3 పరీక్షలకు కసరత్తు

**హైదరాబాద్ :** గ్రూప్-4 పరీక్ష ఇప్పటికే జరగ్గా.. గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఇక.. గ్రూప్-3 పరీక్ష తేదీని ప్రకటించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో త్వరలోనే గ్రూప్-2తోపాటు గ్రూప్-3 పరీక్షలకు కొత్త తేదీలను ప్రకటించాలని టీఎస్‌పీఎస్సీ యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. టీఎస్‌పీఎస్సీపై తాజాగా సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి కమిషన్‌ను ప్రక్షాళన చేస్తామని ప్రకటించడం, కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి సహా సభ్యులు రాజీనామాకు సిద్ధపడటం చూస్తుంటే.. రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన గ్రూప్-2 పరీక్ష.. షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరుగడం కష్టమేనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో మూడోసారి రీ షెడ్యూల్ చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలో గ్రూప్-2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 పోస్టుల భర్తీకి గత డిసెంబర్ 29న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. 5,51,943 మంది దరఖాస్తు చేశారు. సగటున ఒకో ఉద్యోగానికి 705 మంది పోటీలో ఉన్నారు. ఈ ఏడాది ఆగస్టు 29, 30 తేదీల్లోనే నిర్వహించాల్సి ఉండగా, అదే నెలలో మరికొన్ని పరీక్షలు ఉండటంతో పరీక్షను వాయిదా వేసి, మరికొంత సమయం ఇవ్వాలని అభ్యర్థులు కోరారు. పరీక్షను వాయిదా వేసిన కమిషన్.. నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈలోపే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోమారు వాయిదా పడింది.

# కొలిమిగుండ్లలో అంగన్వాడి వర్కర్స్ నిరవధిక సమ్మె...



**కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగనవాడి వర్కర్స్ తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ నిరవధిక సమ్మెను సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ నిర్వహించగా వారికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాగేశ్వరరావు ఇంకా తదితర ప్రజాసంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ మాట్లాడుతూ కనీస వేతనం అంగన్వాడి వర్కర్స్ కు 26 వేల రూపాయలు ప్రభుత్వం అందజేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన చెప్పడం ఆహారాన్ని సరఫరా చేయాలని వారు డిమాండ్లను పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు దావీదు, ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగేశ్వరరావు, అంగన్వాడి వర్కర్స్ పద్మావతి, శ్రీలక్ష్మి, రామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న మండల స్థాయి

# విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన మండల స్థాయి విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు బుధవారం రోజున ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 8,9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శనను తయారుచేసి వాటి వినియోగాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును పెంపొందించడానికి ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈరోజు నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల వలన పిల్లలలో టీం వర్క్,ఆలోచన విధానం మెరుగుపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ఎంపిటిసి రాజు,తుగ్గలి ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి,ఎద్దులదొడ్డి ప్రధానోపాధ్యాయులు జాకీర్,పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు బాబురావు,సాబీర్ అలీ,సౌజన్య,దాస్య నాయక్,రాజమోహన్, సుధాకర్ గౌడ్,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్,మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు



**తిరుపతి :** టిటిడి స్థానికాలయాల్లో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 16వ తేదీ రాత్రి 12.34 గంటలకు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 4 నుండి 6 గంటల వరకు సుప్రభాతం స్థానంలో ఏకాంతంగా తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. ఈ కారణంగా సుప్రభాతం సేవా టికెట్లు జారీ చేయరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరడమైనది.

### తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో...

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి జనవరి 14వ తేదీ వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

మొదటిరోజైన డిసెంబరు 17న సాయంత్రం ధనుర్మాసం గంట కారణంగా సహస్రదీపాలంకార సేవ రద్దయింది. ఆలయంలో నెల రోజుల పాటు ఉదయం 4.30 నుండి 6 గంటల వరకు ధనుర్మాసం గంట, ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. అదేవిధంగా, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు సుప్రభాతం స్థానంలో తిరుప్పావై పారాయణం, భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో ఉదయం 4 నుండి 5 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు భక్తులకు ధనుర్మాస దర్శనం కల్పిస్తారు.

# కోరం లేక ఎంపిపి భేటీ వాయిదా

**నిర్మల్** సారంగాపూర్ మండల కేంద్రంలో నీ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో సరోజ అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశం వాయిదా పడింది. సమావేశానికి 15 మంది ఎంపీటీసీ సభ్యుల్లోఒక ఒక ఎంపీటీసీ సభ్యుడు, కో ఆప్షన్ మెంబర్ మాత్రమే హాజరయ్యారు. సమావేశంలో కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో వాయిదా వేశారు. అయితే 14 మంది ఎంపీటీసీలుబిఆర్ఎస్ ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలియడంతో ముందుగానే ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయంలో డిప్యూటీజెడ్పి సీఈఓ కు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా అమ్మలోని ఆర్డీవో కార్యాలయంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి పైఎంపీటీసీలు ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు. నిర్మల్ ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి గెలుపొందడంతో ఆయా మండలాల్లో అవిశ్వాస తీర్మానాలకు సభ్యులు పూనుకుంటున్నట్లుతెలుస్తోంది.

## ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్లెక్సీ చించివేత

**నిర్మల్** కడెం మండలంలోని పెద్దూర్ గ్రామంలో ఎమ్మెల్యే బోజ్జు పటేల్ అభిమానులుపెట్టిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి ఫ్లెక్సీ పై పేడ కొట్టారు. దాంతోకాంగ్రెస్ పార్టీ నేతలు కడెం పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఫ్లెక్సీల ధ్వంసం పై పోలీసులు విచారణ చేపట్టారు.

# స్పీకర్ పదవి కోసం గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్

**హైదరాబాద్** అసెంబ్లీ స్పీకర్ పదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ గడువుంది. మధ్యాహ్నం వరకు ఒకే ఒక నామినేషన్దాఖలు అయింది.

కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ ఉండడంతో స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు మద్దతు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సైతం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంఐఎంఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామ్యూల్, తదితరులు పాల్గొన్నారు. రేపు స్పీకర్గా గడ్డం ప్రసాద్ ఏకగ్రీవం కానున్నారు. 15న అసెంబ్లీ, మండలి ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 16న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తీర్మానం చేయనున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుపాల్గొన్నారు.

## వచ్చే అసెంబ్లీ సెషన్ వరకు పూర్తిగా మారిపోవాలి

**హైదరాబాద్** వచ్చే అసెంబ్లీ సెషన్ వరకు పూర్తిగా మారిపోవాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చారు. త్వరలో పార్లమెంటులా అసెంబ్లీ మారాలని అయన అన్నారు. బుధవారం నాడు అయన అసెంబ్లీ, మండలిని నడుస్తూ తిరిగి పరిశీలించారు. అసెంబ్లీ,మండలి కలిపి ఒకే బిట్ లా కనిపించేలా మార్పులు చేయాలి. పార్కింగ్,ల్యాండ్ స్కేప్ ల కోసం త్వరలో చర్యలుతీసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చారు. పార్లమెంటును దృష్టిలో పెట్టుకుని పనులు చేయాలి. పార్లమెంటు వద్ద విజయ్ చౌక్ లా మార్పులు చేయాలి అంటూ రేవంత్ ఆదేశాలిచ్చారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

**మేడ్చల్** మాజీ మంత్రి మల్లారెడ్డిపై మేడ్చల్ జిల్లా షామీర్ పేట పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు అయింది. మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామంలోని 33,34,35 సర్వే నెంబర్ లోని 47ఎకరాల 18 గుంటల గిరిజనుల భూమిని మాజీ మంత్రి మల్లారెడ్డి కబ్జా చేసారంటూ బాధితులు ఫిర్యాదు చేసారు.

దాంతో పోలీసులు ఎస్సి, ఎస్టి, 420 కింద కేసులు నమోదు చేసారు. బాధితులు మంత్రిచామకూర మల్లారెడ్డి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ పోలీసులు మాత్రం మల్లారెడ్డి అని ఎఫ్ ఐ ఆర్ లో పేర్కొనడంపై బాధితులు మండిపడుతున్నారు. అర్ధరాత్రి గిరిజనుల భూములు రిజిస్ట్రేషన్ చేసినతహశిల్దార్ పై కూడా కేసు నమోదు చెయ్యాలని బాధితులు డిమాండ్ చేసారు. మల్లారెడ్డి బంధువు శ్రీనివాస్ రెడ్డి, కేశవాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గోనె హరి మోహన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా(డిసిఎంఎస్)జిల్లా సహకార సంఘం వైస్ చైర్మన్ శామీర్‌పేట్ మండల వ్యవసాయ సహకార సేవా సంఘం చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి శివుడు, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డిలపైశామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ 420 చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# చర్చనీయాంశంగా మారిన వేములవాడ మునిసిపల్ వైస్ ఛైర్మన్ రాజీనామా

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సభ్యుల్లో ముసలం మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం చూసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆలోచన లో పడినట్టు సమాచారం. ఎన్నికల ఫలితాలు వెలువడడంతోనే మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లలో ఉన్న అసంతృప్తి, అసమ్మతి బయటపడింది. ఎన్నికలలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 28 వార్డు లో ఓటింగ్ సరళి పై వచ్చిన ఫలితాల ను సమీక్షించుకున్నసదరు నాయకులు తమ భుజాలను తుడుముకుంటున్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన లక్ష్మీనరసింహారావు ఓటింగ్ సరళిపై సమీక్షించి అనంతరం జరిగిన పరిణామాలతో ఏకంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

## బస్సు ప్రయాణికులను కలిసిన మంత్రి పొన్నం

**సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రం లో మార్నింగ్ వాక్ చేసి నగర ప్రజల్ని కలిసిన అనంతరం బస్ స్టాండ్ లో ప్రయాణికులను కలిసి ఉచిత ప్రయాణం పై మహిళలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు.. వారి తో పాటు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నాయకులు తాడురి శ్రీనివాస్,పూజల హరికిషన్ తదితరులు ఉన్నారు..

## ఉద్దానం ఊపిరి - వైఎస్సార్ సుజల ధార

- ఈనెల 14న మకరాంపురంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- 807 గ్రామాలకు మంచినీరు అందేలా రూ 700 కోట్ల తో నిర్మాణం
- కిడ్నీవ్యాధి బాధిత ప్రాంతానికి సురక్షిత తాగునీరు

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం మరో కీలక ప్రగతికి నాంది పలకనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈనెల 14న కంచిలి మండలం మఖరాంపురం గ్రామానికి రానున్నారు. అక్కడ జాతీయ రహదారి పక్కన నిర్మించిన వైఎస్సార్ సుజల ధార సురక్షిత తాగునీటి ప్రాజెక్టుని ప్రారంభిస్తున్నారు. జలజీవన్ మిషన్ లో భాగంగా ఏప్రిల్ 2020లో 700 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజలకు సురక్షిత నీటిని అందంచడానికి సిద్ధమైంది. హిరమండలం వంశధార రిజర్వాయిర్ నుంచి 100 కిలోమీటర్లుకు పైగా ప్రయాణించి ఉద్దానం ప్రాంతంలో మూత్రపిండాల వ్యాధులు తీవ్రంగా ఉన్న 807 గ్రామాల ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించనున్నారు.ఈ బృహత్తర ప్రాజెక్టుకోసం హిరమండలం లోని వంశధార రిజర్వాయిర్ నుంచి నీటిని తరలిస్తున్నారు. అక్కడ మొత్తం నీటి నిల్వలు 19.359 టీఎంసీలు కాగా, ఇందులో శాస్వత నిల్వ 16.685 టీఎంసీలు, మిగిలింది డెడ్ స్టోరేజ్ గా 2.674 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. ఈ రిజర్వాయిర్ నుంచి ఇచ్చాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని కవిటి, కంచిలి ,సోంపేట, ఇచ్చాపురం, మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లోని గ్రామాలకు ప్రతి ఏటా 1.12 టిఎంసీల నీటిని సరఫరా చేస్తారు. 807 గ్రామాల్లోని ప్రస్తుత లెక్కల ప్రకారం 6.78 లక్షల మందికి, మరో ముప్పైయ్యేళ్ళ తరవాత కూడా 2051 నాటికి 7.85 లక్షల మంది జనాభాకు తాగునీటి వసరాలు తీర్చే విధంగా దినిని రూపకల్పన చేశారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంత్రి సిదిరి అప్పలరాజు, జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు.

# కిడ్నీ కష్టాలకు చరమగీతం

- పలాసలో రూ.72 కోట్లతో పరిశోధనా కేంద్రం సిద్ధం
- ఈ నెల 14న ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్
- వేలాది మంది బాధితులకు ఊరట

ఉద్దానంలో దశాబ్దాలుగా అంతు చిక్కని కిడ్నీ వ్యాధులతో ఇక్కట్లు పడుతున్న వేలాది మంది కష్టాలకు చరమగీతం పాడేలా పలాసలో కిడ్నీ పరిశోధనా కేంద్రం సిద్ధమైంది. దీనికి డాక్టర్ వైయస్సార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రభుత్వం పేరు పెట్టింది. 200 పడకల సామర్థ్యంతో కిడ్నీ పరిశోధనా కేంద్రానికి అనుసంధానంగా ఉన్న ఈ ఆసుపత్రిని ఈనెల 14వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పరిశోధనా కేంద్రం ఉద్దానం ప్రజల్లో కోటి ఆశలను రేకెత్తిస్తోంది. రూ 53.24 కోట్ల నిర్మాణ వ్యయం, రూ.20 కోట్ల రూపాయల విలువైన యంత్ర పరికరాలు కలిపి రూ.74.24 కోట్లతో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సహకారంతో ఈ పరిశోధనా కేంద్రం స్థాపించారు

## సమనస బీసీ గురుకుల హాస్టల్‌లో
# ఫుడ్ పాయిజన్

**అమలాపురం** అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపు రం రూరల్ మండలం సమనస బీసీ గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగింది. కడుపునొప్పి , బ్లడ్ మోషన్స్ తో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో తీవ్ర కడుపునొప్పి బ్లడ్ మోషన్స్ తో ఇబ్బందులు పడ్డారు.పీహెచ్సీ వైద్యులతో చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరవ తరగతి చదువుతున్న ఆరుగు విద్యార్థులకు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. చికెన్ కర్రీతో బిర్యానీ తిన్న తర్వాత విద్యార్థులకు కడుపునొప్పి ,బ్లడ్ మోషన్స్ ప్రారంభమయ్యాయి. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది. ఫ్లూయిడ్స్, యాంటీబయటిక్ అందిస్తున్నాం తగ్గేవరకు హాస్పటల్లోనే అబ్జర్వేషన్ లో ఉంచుతామని అమలాపురం ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ శంకర్ రావు అన్నారు.

## ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్, బయోమెట్రిక్ అనుసంధానం చేయాలి

- బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ కోవూరి



**న్యూఢిల్లీ** : ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్,బయోమెట్రిక్ అనుసంధానం చేయాలని ఆశ్రయించిన బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ . జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ డిమాండ్ చేసారు.ఈ మేరకు బుదవారం భారత ఎన్నికల కమిషన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడే ప్రజా పరిపాలనలో భాగంగా నిర్వహించే ఎన్నికలను ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానం చేసి నిర్వర్తిస్తే ఎన్నికల విధానంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత మన అందరిదని అందులో భాగంగా భారత ఎన్నికల కమిషన్ ఇట్టి విషయంలో చిత్తశుద్ధి వహించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్ మరియు బయోమెట్రిక్ మిషన్ ను అనుసంధానం చేసి నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బీసీవై పార్టీ నాయకులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ పదవికి
# గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పదవికి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ వేశారు. ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ ఎమ్మెల్యే కేటీఆర్ నామినేషన్‌పై సంతకం చేశారు. నామినేషన్ కాపీని అసెంబ్లీ కార్యదర్శికి అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు మంత్రులు, కేటీఆర్, కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.కాగా, స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీఆర్ఎస్ పార్టీ అధినేత , పార్టీ శాసన సభానేత కేసీఆర్‌ను కోరడం, వారు సమ్మతించటం మరోవైపు ఎంఐఎం నేత పార్టీ సైతం మద్దతు ఇస్తున్న నేపథ్యంలో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. రేపు ఉదయం స్పీకర్ ఎన్నిక జరగనుంది.

## జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో కోరుట్ల విద్యార్థి

- శ్రీరాంకి ప్రథమ బహుమతి



**జగిత్యాల :** తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా స్థాయిలో గీతా జయంతి మహోత్సవాలను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని గీతా భవనము లో శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించగా కోరుట్ల పట్టణానికి చెందిన ఆమేటి శ్రీరాం ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాడు. శ్రీరాం ఆమేటి సురేష్ - వనమాల ల పుత్రుడు. స్థానిక సిద్ధార్థ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు.శ్రీరాం భగవద్గీత లోని 700 శ్లోకాలను మొత్తం కంఠస్థం చేశాడు. శ్రీ రాం ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్, న్యాయ నిర్ణేతలు గుడికందుల వెంకన్న, పాంపట్టి రవీందర్, తవుటు రాంచంద్రం, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో అధికారులు పనిచేయాలి

**ఖానాపూర్** ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు బుధవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు గ్రామాలలో నెలకొన్న ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు అలాగే వెదురు కొరకు కానీ మేకలు గొర్ల కపర్లు గాని అటవీ ప్రాంతాలకు వెళితే ఎటువంటి దాడులకు పాల్పడవద్దని అటవీ అధికారులకు సూచించారు అలాగే గ్రామాల్లో పెండింగ్లో ఉన్న సిసి రోడ్ల పనుల ఉంటే వాటిని త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు కడెం ప్రాజెక్టు సమస్యలపై పూర్తి నివేదికలు తయారు చేసి తమకు ఇవ్వాలని సంబంధిత ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్ ఎమ్మార్వో రాజేశ్వరి మండల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడీలకు చింతమనేని మద్దతు



**ఏలూరు** అంగన్వాడీల నిరసనకు మాజీ ఎం ఎల్ ఏ చింతమనేని ప్రభాకర్ సంఘీభావం మద్దతు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న నిరసన ధర్నాలకు అండగా ఉంటానని చింతమనేని ప్రభాకర్ అన్నారు. బేధవారం పెదవేగి మండల కేంద్రం లో రెండురోజులుగా అంగన్వాడీ వర్కర్ లు చేస్తున్న నిరసన శిబిరానికి చేరుకుని వారికి మద్దతు ప్రకటించారు.అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలనే కూల్చేస్తాయని అన్నారు.ధైర్యంగా ఉండండి మీ వెనుక టి డి పి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మీ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తప్పని సరిగా పరిష్కరిస్తుందని చెప్పారు.ఎన్నికలు దగ్గర పడ్డాయనిమీ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరించే సమయం ప్రభుత్వానికి ఆసన్నమైందని చింతమనేని అంగన్వాడీలతో అన్నారు.కనీస వేతనం 26 వేల రూపాయలు.నాణ్యమైన వంట సరకులు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి ఇవ్వాలని. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5లక్షలు ఇవ్వాలని .వేతనం లో సగం పెన్షన్ గా అందించాలని.ఐ సి డి ఎస్ కి బడ్జెట్ పెంచాలని.మినీ అంగన్వాడీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లు గా అప్ గ్రేడ్ చెయ్యాలని.ఇంటి అద్దె బకాయిలు .బిల్లులు వెంటనే చెల్లించాలని ఈ నిరసన కార్యక్రమం లో అంగన్వాడీలతో బాటు దెందులూరు మాజీ ఎం ఎల్ ఏ చింతమనేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో టి డి పి నాయకుడు తాతా సత్యనారాయణ. సి పి ఎం నాయకులు కె శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు పెదవేగి మండల పరిధిలో పనిచేసే అంగన్వాడీ వర్కర్ లు హెల్పర్ లు పాల్గొన్నారు

## సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపిన సీపీఆర్వో అయోధ్య రెడ్డి

**హైదరాబాద్** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య ప్రజా సంబంధాల అధికారి గా నియమితులైన బి.అయోధ్య రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి సి.ఎం.కార్యాలయంలో సీపీఆర్వో గా నియమించినందుకు అయోధ్య రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# ఇప్పుడు ఆట మొదలు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్.తెలంగాణ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. లెక్కలు వేసుకుని హామీలు ఇస్తారా ? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయన్న ఆయన, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆ బరువు వాళ్లకు తెలియాలన్నారు. కాంగ్రెస్ పాలకులకు అసలు ఆట ఇప్పుడుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ చేసిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడూ పద్దులపై చర్చ జరగలేదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు అప్పగించారంటూ....కొత్త కథలు చెప్తారని అన్నారు. తాము ఏటా పద్దులపై శ్వేతపత్రం విడుదల చేశామన్నారు కేటీఆర్. ప్రతి ఏడాది కాగ్ నివేదికలు ఇస్తున్నారని.. ఆడిట్ లెక్కలు తీస్తున్నారని స్పష్టం చేశారు. ఓ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో 45వేల ఉద్యోగాలిస్తామన్నారని, అన్ని ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తే స్పష్టత ఇవ్వడం లేదని తెలిపారు.

**రెండు గ్యారంటీ అమలు :** కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసి రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల్లోని రెండు పథకాలైన మహాలక్ష్మి, చేయూత పథకాల్ని ప్రారంభించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచింది కాంగ్రెస్. ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రికార్డు స్థాయిలో ప్రయాణికుల రాకపోకలు సాగించారు. 50 లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణించినట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఆదివారం సుమారు 41 లక్షలున్న ఈ సంఖ్య, సోమవారానికి మరో 9 లక్షలు పెరిగింది. ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడం.. కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో మహిళలు రికార్డు స్థాయిలో బస్సుల్లో ప్రయాణాలు చేశారు. ఈ రద్దీని ముందే ఊహించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు రెగ్యులర్‌తో పాటు స్పేర్ బస్సులను నడిపించగా డ్రైవర్లు, కండక్టర్లు వారాంతపు సెలవు తీసుకోకుండా విధులు నిర్వహించారు.

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు** మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 నగదు, పేద మహిళలకు కేవలం 500కే వంట గ్యాస్ సిలిండర్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. రైతు భరోసా కింద ప్రతిఏటా రైతులతో సహా కౌలు రైతుకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పింది. వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింది ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తా మని చెప్పింది. గృహజ్యోతి పథకం కింద పథకం కింద పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వనుంది. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా, చేయూత కింద నెలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్. యువ వికాసం కింద కళాశాల విద్యార్థుల కోచింగ్ ఫీజు కోసం రూ.5 లక్షల వరకు సాయం అందిస్తామని, ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పింది.

## స్పీకర్‌గా గడ్డం ప్రసాదరావు

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభా స్పీకర్‌గా నామినేషన్ వేశారు గడ్డం ప్రసాద్‌కుమార్. ఈ ఎన్నికల్లో ఆయన వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌కు కావాల్సిన బలం ఉన్నందున స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక లాంఛనం కానుంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అనుభవం ఉన్నందున స్పీకర్ పదవిని గడ్డం ప్రసాద్ సమర్థవంతంగా నిర్వహిస్తారని భావిస్తోంది కాంగ్రెస్.తెలంగాణ శాసనసభా స్పీకర్‌గా నామినేషన్ వేశారు గడ్డం ప్రసాద్‌కుమార్. ఈ ఎన్నికల్లో ఆయన వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌కు కావాల్సిన బలం ఉన్నందున స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక లాంఛనం కానుంది.అధికార కాంగ్రెస్ పార్టీకి 64మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇది, సాధారణ మెజారిటీ కావడంతో సభా నిర్వహణ అత్యంత కీలకం కాబోతోంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా అనుభవం ఉన్నందున స్పీకర్ పదవిని గడ్డం ప్రసాద్ సమర్థవంతంగా నిర్వహిస్తారని భావిస్తోంది కాంగ్రెస్.గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యాక స్పీకర్ ఎన్నిక ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రతిపక్షాలు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో గడ్డం ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక, ఎల్లుండి ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. డిసెంబర్ 16న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనుంది తెలంగాణ శాసనసభ

## అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గత వారం సభ్యుల ప్రమాణ స్వీకారం తర్వాత సభ వాయిదా పడింది. మరో వైపు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు స్పీకర్ గా గడ్డం ప్రసాద్ ఒక్కరే నామినేషన్ వేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గత వారం సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం సభ వాయిదా పడింది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తెలంగాణ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నుంచి ఎన్నికయ్యారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో జౌళి శాఖ మంత్రిగా పనిచేశారు. గుడిసెల వెంకటస్వామి అల్లుడు గడ్డం ప్రసాద్ కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యుడు కావడంతో పార్టీ అధిష్టానం స్పీకర్‌గా ఎంపిక చేసింది. అసెంబ్లీ స్పీకర్ పదవికి ఇతర నామినేషన్లు రాకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమవుతుంది.గురువారం తిరిగి ప్రారంభమయ్యే సమావేశాల్లో స్పీకర్ ఎన్నిక జరగనుంది. ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు స్పీకర్ ఎన్నికకు నామినేషన్లు స్వీకరించనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌గా ఎన్నుకోవాలని ఆ పార్టీ ఇప్పటికే నిర్ణయించింది. ఆయన ఒంటరిగా నామినేషన్ వేస్తే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది. మరొకరు చేస్తే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనేది బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 15వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 16వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని శాసనసభ, మండలిలో విడివిడిగా ప్రవేశపెట్టి చర్చిస్తారు. 17న కూడా సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి.తెలంగాణ శాసనమండలికి కొత్త భవనాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీ హాల్ ప్రాంగణంలో శాసనమండలి సమావేశం జరుగుతోంది. అదే ప్రాంగణంలో కొత్త భవనాన్ని నిర్మించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. రాష్ట్ర శాసనసభ, శాసనమండలిలకు కొత్త భవనాలు నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఎర్రమంజిల్‌లో సాగునీరు, రోడ్ల నిర్మాణానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ భవనం చారిత్రక భవనాల జాబితాలో ఉంది. చిక్కుముడులను విప్పేందుకు నాటి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జూబ్లీహాల్ ఆవరణలోనే శాసనమండలి నూతన భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హయాంలో 1937లో జూబ్లీ హాల్ నిర్మించబడింది. హైదరాబాద్ రాష్ట్రం విలీనమైన తర్వాత అది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చింది. 2006లో వైఎస్ఆర్ కౌన్సిల్‌ను పునరుద్ధరించినప్పటి నుంచి శాసనమండలి సమావేశాలు ఆ భవనంలోనే జరుగుతున్నాయి. అదే ప్రాంగణంలో కొత్త భవనం నిర్మించాలంటే భవనాన్ని కూల్చివేయాల్సి రావడంతో ఏ మేరకు అనుమతులు లభిస్తాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త భవనం నిర్మించే వరకు ఎక్కడ సమావేశాలు నిర్వహిస్తారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## రాజధాని తరలింపు లేదు
### కోర్టుకు చెప్పిన సర్కార్

**విశాఖపట్టణం** విశాఖను ఏపీ ప్రభుత్వం పాలన రాజధానిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే విశాఖ నుంచి సీఎం జగన్ పాలన చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయాలను అమరావతి నుంచి విశాఖకు తరలించేందుకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే విశాఖలో పలు కార్యాలయాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. సీఎం క్యాంపు కార్యాలయం ముసుగులో విశాఖకు రాజధానిని తరలిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. రోస్టర్ ప్రకారం ఈ పిటిషన్ సోమవారం హైకోర్టు బెంచ్ ముందుకు వెళ్లింది. దీంతో హైకోర్టు న్యాయమూర్తి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన తర్వాతే రాజధాని తరలింపుపై పూర్తి స్థాయి ఆదేశాలు వెల్లడిస్తామని ప్రభుత్వ న్యాయవాదికి న్యాయమూర్తి తెలిపారు. అయితే ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చని సూచించారు. రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం లేదా పాలనాపరంగా ఏం చేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవాలని పేర్కొంది. ఒక వేళ త్రిసభ్య ధర్మాసనం ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోతే తామే విచారిస్తామని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. దీనికి ప్రభుత్వ ప్రభుత్వ న్యాయవాది ఓకే తెలిపారు. త్రిసభ్య ధర్మాసనం తీర్పు వచ్చేలోపే కార్యాలయాలు తరలిస్తే పరిస్థితేంటని, అలా జరగకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టు దృష్టికి పిటిషనర్ల తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ తీసుకెళ్లారు. అయితే ఇందుకు ప్రభుత్వ న్యాయవాది బదులిస్తూ.. ఇప్పటికిప్పుడు కార్యాలయాల తరలింపు ఉండదని, అది సుదీర్ఘ ప్రక్రియ అని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్ ఆన్ డ్యూటీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర విభజన సమయంలో ఆయనను తెలంగాణకు కేటాయించింది డీఓపీటీ. వివిధ పోస్టుల్లో పని చేశారాయన. మంగళవారం వరకు ఆర్గనైజేషన్ అండ్ లీగల్ విభాగం అదనపు డైరెక్టర్ జనరల్‌గా పని చేశారు. ఆయనను నగర పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేసింది రేవంత్ ప్రభుత్వం. ఆ స్థానంలో ఉన్న సందీప్ శాండిల్య యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం అదనపు కమిషనర్ జీ సుధీర్ బాబుకూ స్థానచలనం కలిగింది. ఆయనను రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అక్కడున్న దేవేంద్ర సింగ్ చౌహాన్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు ప్రభుత్వం. సైబరాబాద్ జాయింట్ కమిషనర్ (అడ్మిన్) అవినాష్ మహంతి బదిలీ అయ్యారు. సైబరాబాద్ కమిషనర్‌గా అపాయింట్ అయ్యారు. ప్రస్తుతం అక్కడున్న స్టీఫెన్ రవీంద్ర బదిలీ అయ్యారు. ఆయనకు పోస్టింగ్ ఇవ్వలేదు. డీఎస్ చౌహాన్, స్టీఫెన్ రవీంద్రలను డీజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడారు. డ్రగ్స్ రహిత నగరాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయాలను తీసుకుందని పేర్కొన్నారు. రేవ్, వీకెండ్ పార్టీల పేరుతో డ్రగ్స్‌ను వినియోగిస్తే సహించబోమని, డ్రగ్ పెడ్లర్స్‌ను ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## దేశంలో హెలికాప్టర్‌లో తిరిగే ఐఏఎస్ ఆమె ఒక్కరే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చేసినవన్నీ చేసి కొత్త ప్రభుత్వం రాగానే కేంద్ర సర్వీసులకు వెళ్లే ఐఏఎస్ అధికారులను పంపకుండా చర్యలు తీసుకోవాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌ను ఉద్దేశించి ఆయన సంచలన పోస్టు చేశారు. ఏం తప్పులు చెయ్యకపోతే భుజాలు తడుముకోడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. 'దేశం మొత్తంలో హెలికాప్టర్‌లో వెళ్లి పనులను పర్యవేక్షించే ఏకైక ఐఏఎస్ ఆఫీసర్ ఈమెగారు మాత్రమే' అంటూ ఆయన రాసుకొచ్చారు. అప్పటి ప్రభుత్వంలో చేసినవన్నీ చేసి కొత్త ప్రభుత్వం రాగానే కేంద్ర ప్రభుత్వానికి వెళ్లి, అక్కడి నెట్‌వర్క్‌ను వాడుకొని, ఇక్కడి తప్పులను తప్పించుకోవడం కొంత మంది ఐఏఎస్ అధికారులకు ఫ్యాషన్ అయ్యింది అంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి అధికారులను కేంద్ర సర్వీసులకు వెళ్లకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకునూరి మురళి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎంవోను ట్యాగ్ చేస్తూ ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేశారు. డ్రగ్స్ కేసును డీల్ చేసిన ఐపీఎస్ అధికారి అకున్ సబర్వాల్ సతీమణే స్మితా సబర్వాల్. 2001లో ట్రైనీ కలెక్టర్‌గా విధుల్లో చేరిన స్మితా సబర్వాల్.. మెదక్ జిల్లా కలెక్టర్‌గా ఎన్నో మంచి పనులు చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. మంచి పనితీరుతో ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపును పొందారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన స్మితా సబర్వాల్.. ఎన్నికలకు కొన్ని నెలల ముందు తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులయ్యారు. కాళేశ్వరం పనులతో పాటు మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని స్మితా సబర్వాల్ కలవలేదు. నీటి పారుదల శాఖపై జరిపిన సమీక్షా సమావేశానికి కూడా హాజరు కాలేదు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి, అక్రమాలలో అధికారులకూ వాటా ఉందని గతంలో కాంగ్రెస్ నేతలు ఆరోపించిన నేపథ్యంలో స్మితా సబర్వాల్ కొత్త ప్రభుత్వానికి దూరంగా ఉంటున్నారనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ఇదిలా ఉండగానే తాను కొత్త ఛాలెంజ్‌లకు సిద్ధమంటూ స్మితా సబర్వాల్ పోస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 23 ఏళ్ల పాటు సర్వీస్ చేశానని గుర్తు చేసుకుంటూ ఆమె చేసిన పోస్టు వైరల్ అయ్యింది. కేంద్ర సర్వీసుల్లో ఉన్న మరో అధికారిణి ఆమ్రపాలిని రాష్ట్రానికి తీసుకొస్తున్న నేపథ్యంలో స్మితా సబర్వాల్ ఆమె స్థానంలో కేంద్రానికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

# ఇక షూరు

కేసీఆర్ ఈ మారు కొత్త పాత్ర పోషించనున్నారు. తెలంగాణ శాసన సభలో ప్రతిపక్ష నేత హోదాతో కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆరే ఎల్పీ లీడర్ గా ఎమ్మెల్యేలు ఎన్నుకున్న విషయం తెలిసిందే. అయితే తన ఫాం హౌస్ లో కేసీఆర్ జారి పడటం, తుంటి భాగం విరగడంతో ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ జరగడంతో దాదాపు మరో నెల రోజుల పాటు కేసీఆర్ బయటకు రావడం సాధ్యపడని పరిస్థితి నెలకొంది. అయితే ఈ అసెంబ్లీ సమావేశాల్లో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో అడుగుపెట్టనప్పటికీ రానున్న రోజుల్లో జరిగే సమావేశాల్లో మాత్రం కేసీఆర్ ను ప్రతిపక్ష నేత పాత్రలో ప్రజలు చూసే అవకాశం ఉంది. గతంలో ఎన్నడూ పోషించని భిన్నమైన బాధ్యతను కేసీఆర్ నిర్వర్తించనున్నారు. విపక్ష నేతగా, సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్న సభ ఎలా జరగనుందో అన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ఈ సమావేశాల్లో మాత్రం ఆ కోరిక తీరే అవకాశం మాత్రం లేదు. అయితే ఈ సమావేశాల్లోనే బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, విప్ ల ఎంపిక జరుగుతుందా లేదా వేచి చూడాలి. ఈ సభలో మాత్రం ఆపార్టీ నుండి కేటీఆర్, హరీశ్ రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి సీనియర్ నేతలు అసెంబ్లీలో కీలకపాత్ర పోషించనున్నారు.

### అధికార, ప్రతిపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలు

ఈ అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశాలున్నాయి. అధికార కాంగ్రెస్ ను ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్, గత పదేళ్లుగా అధికార పార్టీగా పాలన సాగించిన బీఆర్ఎస్ ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ కాంగ్రెస్ ను పట్టుపట్టే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇష్టారీతిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీలు ఇచ్చిందని అందుకు నిధులు ఎలా తెస్తారో ఎంత ఖర్చు అవుతుందో లెక్కలు చెప్పాలని ప్రతిపక్షాలు ప్రశ్నించే అవకాశం ఉంది. ఆరు గ్యారంటీల పథకాలపై విస్తృతంగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీ సైతం రాష్ట్రంలో పదేళ్లుగా సాగిన గులాబీ పాలనపైన విమర్శలు ఎక్కుపెట్టే అవకాశం ఉంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపైన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి బీఆర్ఎస్ ను ఇరుకునపెట్ట వచ్చని తెలుస్తోంది. అప్పులు చేసిన తీరుపైన, విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపైన బీఆర్ఎస్ ను కార్నర్ చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. మరో వైపు బీజేపీ, ఎం.ఐ.ఎంలు సైతం అధికార కాంగ్రెస్ టార్గెట్ గానే అసెంబ్లీలో వ్యూహాలు ఉంటాయని తెలుస్తోంది. ఏది ఏమైనా అధికార- విపక్ష పార్టీల మధ్య జరిగే ఫైట్ కు అసెంబ్లీ వేదిక కానుంది.

# లోక్‌సభలోకి ఆగంతకులు

తీసుకోలేదన్న చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఇవాళ పార్లమెంట్ పై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు చేసి 22 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇవాళ భద్రతను కట్టుదిట్టం చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ తనను చంపడానికి అమెరికాలో జరిగిన కుట్ర విఫలం అయిన నేపథ్యంలో దానికి కౌంటర్ గా డిసెంబర్ 13న కొత్త పార్లమెంట్ భవనంపై దాడి చేస్తామని బెదిరిస్తూ కొత్త వీడియోను విడుదల చేశారు. దీంతో బుధవారం జరిగిన దాడితో ఖలిస్తాన్ ఉగ్రవాదులకు ఏదైనా సంబంధం ఉందేమో అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో పార్లమెంటులో జరిగిన పరిణామాలపై అత్యున్నత స్థాయి దర్యాప్తు కేంద్రం, లోక్ సభ స్పీకర్ కూడా ఆదేశించారు. అంతటితో ఆగకుండా పార్లమెంటు భద్రతా నిబంధనల్లో పలు మార్పులు చేశారు. కొంతకాలంపాటు సందర్శకుల గ్యాలరీలోకి వెళ్లేందుకు పాసులు ఇవ్వరాదని నిర్ణయించారు. అలాగే పార్లమెంటులోకి ఎంట్రీ, ఎగ్జిట్, ఇతర పాయింట్లలో ఎవరు వెళ్లాలనే దానిపైనా సమీక్ష చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇవాళ పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు.పార్లమెంటులో చోటు చేసుకున్న ఘటనల తర్వాత పార్లమెంట్ కాంప్లెక్స్ లోకి సందర్శకులకు అనుమతులు రద్దు చేశారు. అలాగే ఎంపీలు, సిబ్బంది, ఇతర సిబ్బంది, మీడియాకు ప్రత్యేక ప్రవేశ ద్వారాలను కేటాయించారు. సందర్శకులు మాత్రం తిరిగి అనుమతించినప్పుడు నాలుగో నంబర్ గేటు నుంచి లోపలికి పంపుతారు. అలాగే సందర్శకుల గ్యాలరీ ఇప్పుడు లోక్‌సభ ఛాంబర్‌లోకి దూకకుండా నిరోధించడానికి గాజు గ్లాసుతో కప్పేశారు. అలాగే విమానాశ్రయాల్లో వాడే బాడీ స్కాన్ మిషన్లను పార్లమెంట్‌లో ఏర్పాటు చేస్తున్నారు.సభ లోపల ఉండే భద్రతా సిబ్బంది సంఖ్యను కూడా పెంచాలని నిర్ణయించారు.

పార్లమెంటు జరుగుతున్న సమయంలో లోక్ సభలోకి ప్రవేశించినట్లు కనిపించిది ఒకే వ్యక్తి అయినా మరో ఐదుగురు ఈ ఘటనలో పాలుపంచుకున్నట్లు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. వారిలో నలుగురిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పార్లమెంటులోకి దూకిన ఇద్దరు వ్యక్తులు లక్నోకు చెందిన సాగర్ శర్మ, మైసూర్‌కు చెందిన డి మనోరంజన్‌గా గుర్తించారు. అలాగే బయట ఉన్న వ్యక్తి మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన అమోల్ షిండేగానూ, మహిళ హర్యానాలోని హిసార్‌కు చెందిన నీలం దేవిగా గుర్తించారు. ఈ నలుగురిని అరెస్టు చేశారు. ఢిల్లీ పోలీసుల యాంటీ టెర్రర్ సెల్ ఈ సంఘటనపై విచారణ చేపట్టింది. ఈ కుట్రలో ఐదో వ్యక్తి లలిత్ ఝా, ఆరో వ్యక్తి విక్కీ శర్మగా గుర్తించారు. వీరు పరారీలో ఉన్నారు.

## ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల వరకూ ఉచిత చికిత్స

నిర్మించాలని సీఎం ఆదేశించారు. 18న వైయస్సార్ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ వైద్యం ఉచితం కార్యక్రమం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభమవుతుంది. 19న ప్రతి నియోజకవర్గంలో 5 గ్రామాల చొప్పున జరిగే కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటారు. మండలంలో వారానికి నాలుగు గ్రామాల చొప్పున కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ జరుగుతుంది. జనవరి నెలాఖరు నాటికి పూర్తి కానున్న కార్డుల పంపిణీ పూర్తవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఆరోగ్య శ్రీని ఎలా వినియోగించుకోవాలో అవగాహన పెంచేందుకు ఆరోగ్య శ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేస్తారు. పనిలోపనిగా దిశయాప్‌ను కూడా డౌన్లోడ్ చేస్తారు. భావసారూప్యత ఉన్నవారు, ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు ఇందులో పాల్గొంటారని సీఎం తెలిపారు. వైయస్సార్ ఆరోగ్య శ్రీని ఎలా వినియోంచుకోవాలన్న దానిపైనే కాకుండా ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్నవారికి చేయూత నివ్వడం, అలాగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం, చికిత్స పొందుతున్న వారికి సకాలంలో మందులు ఇవ్వడం లాంటి అంశాలపైనా ఈ కార్యక్రమంలో భాగంగా దృష్టిపెడతారని తెలిపారు.ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా అందించాలని సీఎం ఆదేశించారు. డయాలసిస్ పేషెంట్లు (సీకేడీ) వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మార్కాపురంలో కూడా పలాస తరహా వైద్య చికిత్సా సౌకర్యాలు అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు.

## ఇప్పుడు ఉంది అసలు ఆట

చేశారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్ చాట్ చేసిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు.ఎన్నికల్లో గెలిచేందుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మభ్య పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడూ పద్దు మీద చర్చ జరగలేదని చెప్పారు. తాము అధికారంలో ఉన్న సమయంలో ప్రతి ఏడాది పీఏసీ, కాగ్ రిపోర్ట్స్ ఇస్తున్నామన్నారు. ప్రతి ఏటా ఆడిట్ లెక్కలు తీస్తున్నామని తెలిపారు. లెక్కలు వేసుకొని హామీలు ఇస్తారా? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా.? అని ప్రశ్నించారు. తాము ప్రతి ఏడాది పద్దులపై శ్వేత పత్రం విడుదల చేశామని గుర్తు చేశారు. నేడు గవర్నర్ ప్రసంగంలో ఇదే పాత చింతకాయ పచ్చడి చెబుతారని రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు ఇచ్చారని కాంగ్రెస్ సభ్యులు అంటారని వ్యాఖ్యనించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే తమ నియోజకవర్గంలో 45 వేల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నాడని ఎలా ఇస్తారని అడిగితే ఇస్తామంటున్నారే తప్ప దానికంటూ ఓ ప్రొసీజర్ లేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చాలా ఉన్నాయని ఇప్పుడు అసలు ఆట మ్మొదలవుతుందని అన్నారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆ బరువు వాళ్లకు తెలియాలని కేటీఆర్ అన్నారు. రెండు లక్షల రుణమాఫీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే చేస్తానన్న రాహుల్ గాంధీ హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. మొదటి మంత్రి వర్గంలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్దత తెస్తమన్న హామీ ఎక్కడ? అని నిలదీశారు.

# ధరణిపై రేవంత్ సంచలన నిర్ణయం

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామెదర రాజనర్సింహ, సీఎస్ శాంతికుమారి, సంబంధిత శాఖలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ధరణి పోర్టల్ లోటు పాట్ల పై వారం, 10 రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీసీఎల్ కమిషనర్ నవీన్ మిట్టల్ ను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ధరణిపై పూర్తి అవగాహన కోసం, సమస్యల పరిష్కారానికి పరిష్కారం దిశగా అడుగులు వేసేందుకు మరోసారి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించాలని రేవంత్ భావిస్తున్నారు. ధరణి యాప్ భద్రతపై సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి ద్వారా లావాదేవీలపై వస్తున్న విమర్శలకు డాటా రూపంలో వివరణ ఇవ్వాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారంలోకి రాగానే భూముల సమస్యలు పరిష్కరించేందుకు ధరణిపై పూర్తి స్థాయిలో నివేదిక తీసుకుని భారీ మార్పులు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు చెప్పారు. తాజాగా ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష జరిపి కొన్ని కీలక విషయాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే భూమి సమస్యలు ఎందుకొచ్చాయి, రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఫిర్యాదులు ఎందుకొచ్చాయని అధికారులను ప్రశ్నించారు. సాధ్యమైనంత త్వరగా ధరణిపై నివేదిక అందివ్వాలని ఆదేశించారు. త్వరలోనే ధరణి అంశంపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి పరిష్కారం కోసం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ధరణి పోర్టల్ మొదలుపెట్టినప్పటి నుంచీ నేటి వరకు తీసుకున్న నిర్ణయాలపై సవివర నివేదిక అందచేయాలని సీఎస్ శాంతికుమారిని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎంవో అధికారులు శివధర్ రెడ్డి, శేషాద్రి, షా-నవాజ్ ఖాసీం లు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రైతు ప్రతినిధులు కోదండ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, రెవెన్యు అసోసియేషన్ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# నన్ను దెబ్బ కొట్టాలన్న వాళ్లకి ఎన్నో ఇబ్బందులు

వేధించారని.. 35 ఏళ్లుగా కుప్పం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని చంద్రబాబు అన్నారు. తన అక్రమ అరెస్టు సమయంలో మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం నియోజవకర్గం నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమాలకు దిగినవారిపైనా తప్పుడు కేసులు పెట్టారని ఈ సందర్భంగా నాయకులు చెప్పారు. అధినేత కోసం ఎన్ని కేసులు, ఇబ్బందులు అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్దంగా ఉన్నామని చెప్పారు. నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ వంటి పార్టీ కార్యక్రమాల నిర్వహణ అంశాలను నేతలు చంద్రబాబు నాయుడుకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని కుప్పం నేతలు చంద్రబాబుకు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పీఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు వెంట రాగా.. శాసనసభ కార్యదర్శికి బుధవారం ఉదయం గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడా పాల్గొన్నారు. ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై కేటీఆర్ సంతకం చేశారు.స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసి కోరిన సంగతి తెలిసిందే. దీనికి కేసీఆర్ సమ్మతించారు.

### తెలంగాణకు తొలి దళిత స్పీకర్

తెలంగాణకు తొలి దళిత స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నిలిచారు. వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం ప్రసాద్ కుమార్ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగానూ పనిచేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం స్పీకర్ పదవికి ఆయన పేరును ఖరారు చేసింది. తెలంగాణ శాసనసభలో ఎక్కువ సభ్యులు అగ్రవర్ణాలకు చెందిన వారే ఉండగా స్పీకర్ పదవి దళిత నేతకు ఇవ్వడం ద్వారా తమ ప్రాధాన్యం ఏమిటో ప్రజల్లోకి పంపేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో 1964లో జన్మించిన గడ్డం ప్రసాద్ కుమార్ తాండూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2008లో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ప్రసాద్ కుమార్ తన సమీప అభ్యర్థి బి. సంజీవరావుపై గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తన సమీప అభ్యర్థి చంద్రశేఖర్ (బీఆర్ఎస్)పై గెలుపొంది రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

2012లో నాటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్‌లో టెక్స్టైల్ శాఖ మంత్రిగా గడ్డం ప్రసాద్ కుమార్ పని చేశారు. అనంతరం 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.

## కిక్కిరిస్తున్న టీఎస్ఆర్టీసీ బస్సులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. దీంతో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. అంతేగాక, ప్రయాణాలు చేస్తున్న వారి సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ తోపాటు మెట్రో బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించడంతో సిటీ బస్సుల్లోనూ రద్దీ పెరిగింది. ఈ క్రమంలోనే సోమవారం రోజున టీఎస్ఆర్టీసీ బస్సుల్లో రికార్డు స్థాయిలో ప్రయాణికులు రాకపోకలు సాగించడం గమనార్హం. 50 లక్షల మందికి పైగా బస్సుల్లో ప్రయాణించినట్లు ఆర్టీసీ ఈడీ(ఆపరేషన్స్) మునిశేఖర్ తెలిపారు. ఆదివారం సుమారు 41 లక్షలున్న ఈ సంఖ్య సోమవారానికి మరో 9 లక్షలు పెరిగిందని ఆయన తెలిపారు.ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడం, కార్తిక మాసం ఆఖరి సోమవారం కావడంతో మహిళలు రికార్డు స్థాయిలో బస్సుల్లో ప్రయాణాలు చేశారని మునిశేఖర్ వెల్లడించారు. కాగా, ఈ రద్దీని ముందే ఊహించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు రెగ్యులర్‌తో పాటు స్పేర్ బస్సులను నడిపించగా డ్రైవర్లు, కండక్టర్లు వారాంతపు సెలవు తీసుకోకుండా విధులు నిర్వహించారు. బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల సంఖ్యను నమోదు చేసుకున్నట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. కాగా, ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కుటుంబంతో కలిసి ప్రయాణాలు చేయాల్సి వస్తే వేలల్లో ఖర్చు అయ్యేదని, ఇప్పుడు తమకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆర్థికంగా ఉపశమనం కలిగిందని చెబుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తమలాంటి పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆడవారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఇది ఇలావుంటే, ఈ ఉచిత పథకం వల్ల మహిళలు ఎవరూ ఆటోల్లో ప్రయాణించడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. సాధారణంగా తమ ఆటోల్లో ఎక్కువగా ప్రయాణించేది ఆడవారేనని, ఇప్పుడు ఈ పథకం వల్ల తాము నష్టపోతున్నామని అంటున్నారు. ప్రభుత్వం తమకు కూడా ఎదైనా దారి చూపాలని కోరుతున్నారు.

# విశాఖలో బైకు ర్యాలీ

### - పాల్గోన్న వైవిరెడ్డి

**విశాఖపట్నం** రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విశాఖ వై. సి. పి మూడు జిల్లాల ఇంచార్జ్ వై. వి. సుబ్బారెడ్డి, భారత క్రికెటర్ అంబటిరాయుడు ప్రారంభించారు.. ఈ సందర్భంగా వై. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు వారి విధ్యాబ్యాసంతో పాటు, విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతు న్నామని అన్నారు.. దానితోపాటు క్రీడా నైపుణ్యాన్ని కూడా పెంపొందిస్తే.. విద్యార్థులు క్రీడల ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు వొస్తాయని అన్నారు.. ఆడుదాం ఆంధ్రాలో అనేక క్రీడలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పొందుపరిచారని, రాష్ట్రం మొత్తం అందరు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గునంటున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావుతో పాటు, వై. సి. పి. నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు అనంతరం భారీగా బైక్ ర్యాలీ తో విశాఖకు పయనమయ్యారు.

## పేదలకు ఇళ్ల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్

**హైదరాబాద్** అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేలా కార్యాచరణ వుంటుందని గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. బుధవారం అయన పేదలకు ఇళ్ల కేటాయింపుపై సమీక్ష నిర్వహించారు. ఇండ్ల నిర్మాణానికి 3, 4 నమూనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ పునరుద్ధరణకు ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం రోడ్లు, భవనాల శాఖలో గృహనిర్మాణ శాఖ వుంది. ఇతర శాఖల నుంచి సిబ్బందిని తీసుకోవాలని నిర్ణయించారు. -ఇందిరమ్మ ఇళ్లపై త్వరలోనే సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం సమీక్ష తర్వాత ఇండ్ల నిర్మాణానికి విధివిధానాలు ఖరారు చేస్తామని మంత్రి వెల్లడించారు.

## కొనసాగుతున్న పిఎల్జీ వారోత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం** డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టు పి.ఎల్.జి. ఏ.వారోత్సవాలను గ్రామగ్రామాన విజయవంతం చేయాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల చర్యలను ప్రతిఘటించడం కోసం పోలీసు బలగాలు అడవిలోని అన్ని పల్లెలను జల్లెడ పడుతున్నాయి.

అయినా మావోయిస్టులు తమ వారి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను బహిరంగంగా ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీల మధ్య విజయవంతంగా నిర్వహించుకున్నారు. వారోత్సవాల సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వాటిని వీడియోలు చేసి మీడియా లో పోస్ట్ చేశారు.అవి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయ్.

# త్వరలో సీతరామ ప్రాజెక్టు పూర్తిచేస్తాం

### - మాజీ ఎమ్మెల్సీలు

**ఖమ్మం** కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన వారం రోజుల్లో 4 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. పల్లా రాజేశ్వర రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య వంటి వారు హుందాతనం మరిచి మాట్లాడుతున్నారు. వారు గెలుపు ఓటములు పక్కన పెట్టి, ఉద్వేగానికి గురి కాకుండా మాట్లాడాలని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లడుతూ ప్రజా తీర్పు ఏకపక్షంగా ఇచ్చారు, అందుకు కృతజ్ఞతగా ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు కల్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కోరుకుంటున్న సీతా రామ ప్రాజెక్ట్ ను త్వరలో పూర్తి చేస్తాం. మంత్రి వర్గంలో ముగ్గురు అనుభవం కలిగిన వ్యక్తులు ఉండటం శుభ సూచకం. బీఆర్ఎస్ లో సీనియర్ నాయకులు దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ నాయకులకు ఇంకా ఎన్నికల ఫ్రస్ట్రేషన్ పోలేదుబీఆర్ఎస్ నుండి నాయకులు, కార్యకర్తలు పార్టీ మారే యోచనలో ఉంటే వారిని తమ వైపు తిప్పుకునేందుకు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు. మొదటి సారి భారత దేశంలో చిన్న విమర్శ లేకుండా ముఖ్యమంత్రిని కేటాయించడం. కేంద్ర, రాష్ట్ర నాయకులు ఒక తాటి మీదకు వచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వానికి విధానం ఉంటుంది, దాని రూపకల్పన చేసిన తర్వాత రైతు భరోసా అమలు చేస్తాం మీరు చెప్పినట్లు ప్రభుత్వం చేయదని అన్నారు.ప్రజలు కోరినట్లుగా ప్రభుత్వ విది విధానాలు ఉంటాయి, మీరు చెప్పినట్లుగా చేయం. పొన్నాల లక్ష్మయ్య అంటే మాజీ పీసీసీ అధ్యక్షుడు ఆయన దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదు. మీరు అధికారంలో ఉన్న 9 ఏళ్లలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇచ్చారా లేదు గా మరేందుకు కాంగ్రెస్ హామిల గురించి మాట్లాడుతున్నారు. మీరు కాంగ్రెస్ పార్టీని బద్నాం చేద్దాం అని చూస్తే ప్రజల్లో మీ మీద నమ్మకం కోల్పోయి స్థానిక ఎన్నికల్లో చుక్కెదురవుతుందని అన్నారు.రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014 లో మీకు వచ్చింది 64 సీట్లు మాత్రమే. 10 యేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ప్రజల మన్ననలు పొంది కచ్చితంగా 10 యేళ్లు అధికారంలో ఉండటం ఖాయం. 60 లక్షల మంది మహిళలు ఉచిత బస్ ప్రయాణం చేసి సంతోష పడుతున్నారు. చిన్న చిన్న ఉద్యోగాలు చేసేవారు ఉచిత బస్ ప్రయాణంతో సంతోషిస్తున్నారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారు అన్ని శాఖలు పరిశీలించి మీ అవినీతి బయట పెడతారని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, సంక్షేమ రాజ్యం తీసుకుని వచ్చేందుకుపేదలకు ప్రభుత్వాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పిల్లి శాపనార్థాలు పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మీద శాపాలు పెడుతుంది. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వాన్ని కూలదోయాలని చూసినప్పుడే మీ దుర్మార్గపు ఆలోచన అర్థమవుతుంది. మీకు తగిన బుద్ధి, శాస్తి ప్రజలు చెప్పారు అయిన మీకు బుద్ధి రావడం లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నాటి నుండి శాపాలు పెట్టడం బీఆర్ఎస్ వంతైంది. మీ విమర్శలు కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని అన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి అధికారి

**ఒంగోలు** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం తహసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించారు. పోలవరం గ్రామ పంచాయతీ వీఆర్వోగాబాధ్యతలునిర్వహిస్తున్న రవిశంకర్ ఓ పొలం కన్వర్షన్ సంబంధించి 35000 లంచం తీసుకుంటున్నప్పుడు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

## కీరవాణి, మురళీమోహన్

# కుటుంబాల మధ్య పెళ్లిబంధం



సీనియర్ నటుడు మురళీ మోహన్- సంగీత దర్శకుడు కీరవాణి కుటుంబాల మధ్య పెళ్లి సంబంధం కుదురుతున్నట్లు కొంత కాలంగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. కీరవాణి తనయుడు-మురళీ మోహన్ మనవరాలి మధ్య ప్రేమ వివాహం జరుగుతున్నట్లు నెట్టింట జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఇందులో నిజం ఎంతన్నది క్లారిటీ లోపించింది. ఆ రెండు కుటుంబాల నుంచి కూడా ఎలాంటి వివరణ లేకపోవడంతో ఇది రూమర్ అని అంతా భావిస్తున్నారు.తాజాగా వాటన్నింటిపై మురళీ మోహన్ క్లారిటీ ఇచ్చేసారు. అవును రెండు కుటుంబాలు వివాహ బంధంతో బంధుత్వం కలుపుకుంటున్నట్లు ప్రకటించారు. 'నాకు ఒక కుమార్తె..కుమారుడు గలరు. కుమార్తె పెళ్లి చేసుకుని విదేశాల్లో స్థిరపడింది. తనకి ఓ పాప. త్వరలో పెళ్లి జరగబోతుంది. ఫిబ్రవరి 14న హైదరాబాద్ లో వివాహం జరగనుంది. అలాగే నా కుమారుడుకి ఒక కుమార్తె. ఆమె పెళ్లి కూడా దాదాపు ఖాయమైంది. అందరూ ఊహించినట్లుగానే కీరవాణి ఇంట కోడలిగా వెళ్లనుంది. పెద్ద మనవరాలి పెళ్లి ఫిబ్రవరిలో అయితే..చిన్న మనవరాలి పెళ్లి వచ్చే ఏడాది జరగనుంది' అని తెలిపారు. దీంతో అన్నిరకాల ప్రచారాలకు ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. మురళీ మోహన్ కుమారుడు పేరు రామ్మోహన్. ఆయన కుమార్తె పేరు రాగ. బిజినెస్ లో మాస్టర్స్ పూర్తిచేసింది. ప్రస్తుతం సొంత వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఆమెనే శ్రీసింహ వివాహమాడుతున్నట్లు తెలుస్తోంది. మీడియాలో ఇప్పటికే ఇది ప్రేమ వివాహంగా ప్రచారంలోకి వచ్చింది. శ్రీ సింహ టాలీవుడ్ లో హీరోగా రాణిస్తోన్న సంగతి తెలిసిందే. 'యమ దొంగ'తో చైల్డ్ ఆర్టిస్ట్ గా పరిచయమయ్యాడు. ఆ తర్వాత 'తెల్లవారితో గురువారం'..'దొంగలున్నారు జాగ్రత్త'.. 'ఉస్తాద్' సినిమాల్లో నటించాడు.

## ఆడపిల్లను కనాలని ఉన్నా..

# ఆయనతో కుదరదే!



అనసూయ భరద్వాజ్ పోస్ట్స్ సోషల్ మీడియాలో ఆసక్తి రేపుతుంటాయి. ఆమె చెప్పదల్చుకున్నది నిర్మొహమాటంగా చెప్పేస్తారు. బుల్లి తెరకు గుడ్ బై చెప్పి వెండితెరపై హంగామా చేస్తున్న ఈ అమ్మడు ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప-2 లో నటిస్తుంది. తాజా ఇంటర్వ్యూలో అనుసూయ పలు విషయాలు పంచుకుంది. తన అత్తగారిది బీహార్ అని, అక్కడ సంప్రదాయలు కూడా ఎక్కువని పది మందిలో ఉన్నప్పుడు కొంగు కప్పుకుని ఉండాలని, తనకు పిల్లలంటే చాలా ఇష్టం అని అన్నారు. తనకు ఆడపిల్లలను కనాలని ఉందని అత్తగారికి సిగ్గు విడిచి చెప్పానన్నారు. తన మాట వినగానే తనపై అత్తగారు కోప్పడ్డారని తెలిపింది. నాకు అమ్మాయిని కనాలనీ ఉంది కానీ నా భర్త సహకరించడం లేదంటూ బోల్డ్ గా చెప్పింది. అనసూయ కామెంట్లు విన్న నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.




## సలార్, డంకీల

# మధ్య పోటీ




ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అతి పెద్ద వార్ కి మరో వారం రోజుల్లో తెర లేవనున్న విషయం తెల్సిందే. సలార్ మరియు డంకీ సినిమాలు క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సినిమాలు కూడా వెయ్యి కోట్ల వసూళ్లు సాధించగల సత్తా ఉన్న సినిమాలు అనడంలో సందేహం లేదు. కానీ పోటీ వల్ల కచ్చితంగా డ్యామేజీ తప్పదు అంటున్నారు. ప్రభాస్ హీరోగా కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించిన సలార్ సినిమా ప్రీ రిలీజ్ బజ్ విషయంలో డంకీ పై పైచేయి సాధించినట్లుగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. సినిమా ట్రైలర్ కి వచ్చిన రెస్పాన్స్ మరియు సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఇలా అన్ని విషయాల్లో కూడా డంకీ పై సలార్ పై చేయి సాధించినట్లుగానే కనిపిస్తోంది. ంబెనీ ఖీ।జీట - హైదరాబాద్ నే వైజాగ్ లా మార్చేస్తున్నారా ఇదే సమయంలో డంకీ సినిమా కి ఒక బ్యాడ్ సెంటిమెంట్ భయపెడుతోంది. గతంలో షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన జీరో సినిమా కేజీఎఫ్ కి పోటీగా వచ్చిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ ముందు జీరో సినిమా తేలిపోయింది. మరీ దారుణమైన ఫలితాన్ని షారుఖ్ జీరో సినిమా నమోదు చేసింది. అంతే కాకుండా ఆ సినిమా తో షారుఖ్ జీరో అయ్యాడంటూ చాలామంది కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించిన సలార్ సినిమాకి షారుఖ్ ఖాన్ డంకీ సినిమా పోటీ పడబోతుంది. జీరో సెంటిమెంట్ రిపీట్ అయ్యి డంకీ సినిమా ఫ్లాప్ అయ్యే పరిస్థితి ఉందంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో షారుఖ్ ఖాన్ ఫ్యాన్స్ కూడా ఒకింత ఆందోళనతో ఉన్నట్లుగా తెలుస్తోంది. సలార్ కి ఉన్న పాజిటివ్ బజ్ మరియు మాస్ లో ఉన్న క్రేజ్ నేపథ్యం లో కచ్చితంగా ఓపెనింగ్ కలెక్షన్స్ ఓ రేంజ్ లో ఉండే అవకాశం ఉంది. కనుక డంకీ సినిమా కి పాజిటివ్ టాక్ వచ్చినా కూడా ఓపెనింగ్ కలెక్షన్స్ తగ్గే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సలార్ మరియు డంకీ సినిమాల మధ్య పోటీ రసవత్తరంగా సాగే అవకాశం కనిపిస్తోంది.



## జూనియర్‌తో నటించాలని

# ఉందన్న త్రిప్తి

గడిచిన రెండు వారాలుగా దేశాన్ని ఊపేస్తున్న చిత్రం యానిమల్. ఇప్పటికే రూ.800 కోట్ల కలెక్షన్ల మార్కు దాటి సంచలనాలు సృష్టిస్తున్న ఈ చిత్రం జెట్ స్పీడుగా రూ.వెయ్యి కొట్ల వైపు దూసుకెళుతున్నది. ఈ సినిమా ఎంత చర్చనీయాంశం అయిందో ఇందులో నటించిన వారికి అంతే పేరొచ్చింది. ముఖ్యంగా ఇందులో కథానాయికగా చేసిన రష్మిక కన్నా జోయా అనే చిన్న గెస్ట్ రోల్‌లో రణబీర్‌కపూర్ తో రోమాన్స్, ఇంటిమేట్ సీన్స్ చేసిన త్రిప్తి డిమ్రికి నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ వచ్చేసింది.

అంతేకాక ఐఎండీబీలో పాపులర్ నటి జాబితాలో ఫస్ట్ ప్లేస్ కొట్టేసింది.ఇదిలాఉండగా త్రిప్తి డిమ్రి ఆ చిత్రంలో నటిస్తుందని, ఈ చిత్రంలో నటిస్తుందంటూ అన్ని ఇండస్ట్రీలో సోషల్‌మీడియా రూమర్స్ వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో అమె ఇటీవల ఓ మీడియాతో మాట్లాడుతూ నాకు ఏ ఇండస్టీ నుంచి అవకాశాలు రాలేదని, వాటి కోసం ఎదురు చూస్తున్నానని స్పష్టం చేసింది. నాకు సౌత్‌లో జూ.ఎన్టీఆర్ తో కలిసి నటించాలని ఉందని అందుకు ఛాన్స్ కోసం చూస్తున్నానని అ అవకాశాన్ని అసలు వదులుకోనని అన్నది. దీంతో పలువురు అభిమానులు ఎన్టీఆర్ అప్ కమింగ్ సినిమాలో అవకాశం ఇవ్వాలని నెట్టింట పోస్టులు పెడుతున్నారు.

ఆమె మాట్లాడుతూ యానిమల్ సినిమా గురించి సినిమాలో నేను నటించిన సన్నివేశాలను చూసి నా తల్లిదండ్రులు షాక్ అయ్యారని వారికి ఇది జాబ్‌లో భాగంగా చేశానని చెప్పానని ఆయిన ఇంకా వారు షాక్‌లోనే ఉన్నారని తెలిపింది. నేను సినిమా కోసం చాలా కష్టపడ్డానని ఇప్పుడు నా పాత్ర సక్సెస్ అయి నేను ఊహించనంత పేరు తీసుకువచ్చిందని అన్నారు. ఇదిలాఉండగా ఈ సినిమా అనంతరం సోషల్ మీడియాలో అమ్మడి ఫాలోవర్స్ సంఖ్య 600కే నుంచి ఒక్కసారిగా 35 లక్షలకు చేరడం గమనార్హం.

# సీక్రెట్ ఏజెంట్‌గా కళ్యాణ్ రామ్






బింబిసార బ్లాక్ బస్టర్ విజయం అనంతరం ఆ స్థాయి విజయం కోసం ఎదురుచూస్తున్న కల్యాణ్ రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్ - ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ పీరియాడిక్, స్పై థ్రిల్లర్ జానర్ లో వస్తున్న సినిమా ట్రైలర్ విడుదల చేయగా ఇందులో ఏదో సమ్‌థింగ్ ఉంది అనేలా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నది.అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ నిర్మించిన ఈ చిత్రంలో విరూపాక్ష, సర్ వంటి వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న సంయుక్తా మీనన్ కథానాయికగా నటిస్తుండగా, మాళవికా నాయర్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు. ట్రైలర్ ప్రకారం బ్రిటీష్ పాలనలో ఓ నగరంలో జరిగే హత్యలు, ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఓ బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్ రామ్ (ఐజ్జీ÷జాజీనిఖీజీప) ఎలా చేధించాడనే ఇతివృత్తంలో సినిమా ఆద్యంతం సస్పెన్స్‌తో, థ్రిల్లింగ్,యాక్షన్ సన్నివేశాలతో ఉండనున్నట్లు తెలుస్తోంది.

# అవినీతి అధికారుల గుండెల్లో
# రైళ్లు పరిగెత్తిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- శాఖల సమీక్షా సమావేశాలతో ముఖ్యమంత్రి బిజీబిజీ
- గత ప్రభుత్వం చేసిన తప్పు ఒప్పులను వెలికి తీసి అధికారులను నిలదీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్
- గత ప్రభుత్వంలో అడ్డు అదుపు లేకుండా తిన్న అధికారులకు నుండి కక్కిస్తానన్న రేవంత్
- ప్రశ్నించే గొంతుకు బాసటగా నిలుస్తాడా.? ముఖ్యమంత్రి
- వైయస్ పాలనను మరిపించే విధంగా రేవంత్ ప్రణాళికలు

**(ఆర్ కె-ప్రశ్న న్యూస్ బ్యూరో)**



బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అనేక అవకతవకలను వెలికితీస్తూ ప్రభుత్వ అండదండలతో అవినీతి అధికారుల ఆస్తిపాస్తుల్ని భారీ గా పెంచుకున్న అధికారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందని ప్రజలలో చర్చ జరుగుతోంది. అవినీతిపరులైన అధికారుల పని పడతానని ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని పాలన విధంగా అందరూ సమానమేనని తప్పు ఎవరు చేసినా క్షమించేది లేదని శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదని అవసరమైతే అరెస్టులు కూడా జరుగుతాయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులకు హెచ్చరించడం చూస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాకు ఎదురులేదని విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్మును దోచుకొని దాచుకొని భారీగా తిన్న అధికారులకు నిద్ర పట్టడం లేదని అలాంటి అధికారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టి సమాధానం చెప్తుందని తప్పు చేసిన అధికారికి దండన తప్పదని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓ ఎస్ డి పై కేసు నమోదు కావడం ఉన్నతాధికారులు ఏమి చేయాలో తోచక గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశాలు నిర్వహించి ఒక్కొక్క శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై ఆరా తీస్తున్నారు అవినీతి అధికారులకు నిద్ర పట్టడం లేదని మచ్చలేని అధికారులకు ఉన్నత స్థానం కల్పించడంలో రేవంత్ రెడ్డి వెనకడరని తప్పు చేసిన ఏ అధికారికైనా దండన తప్పదని హెచ్చరించడం చూస్తుంటే రానున్న రోజుల్లో చాలామంది అధికారులు మనోవేదనకు గురికాక తప్పదని వారు చేసిన తప్పులను వారే స్వయంగా ఒప్పుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర తప్పులను ఒప్పుకొని సరిదిద్దుకుంటారో లేక ఇబ్బంది పడతారో వేచి చూడాలి.

### వైయస్ ని మించిపోతున్న రేవంత్ పాలన..

పరిపాలన విధానంలో మార్పులను తీసుకొచ్చి గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజలకు తెలియపరచి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి రేవంత్ రెడ్డి కృషి చేయడం చూస్తుంటే వైయస్ రాజశేఖర్ రెడ్డిని మరిపించే విధంగా తన పరిపాలన ఉంటుందని, తనకు హై కమాండ్ పూర్తి స్వేచ్ఛని ఇవ్వడంతో తెలంగాణలో పరిపాలన విధంగా ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా రేవంత్ రెడ్డి చూసుకుంటున్నారు·

### కష్టాన్ని లెక్క చేయక లక్ష్యానికి కట్టుబడ్డ రేవంత్..

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రంపై తన కున్న పట్టును కోల్పోకుండా జాగ్రత్త పడుతూ తన వారికి మంత్రి పదవులు కట్టబెట్టి ముఖ్యమైన శాఖలను తన వద్ద ఉంచుకొని పరిపాలనపై పట్టు సాధించే విధంగా అధికారులతో సమావేశాలు నిర్వహించడం సీఎం అంటే ప్రజల మనిషి అని ప్రజా దర్బార్ నిర్వహించడం ప్రజా సమస్యలు తెలుసుకోవ డానికి అధికారులను అక్కడ నియమించడం ప్రజా సమస్యలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు ఉందని చెప్పడంలో తనకు తానే సాటని రేవంత్ రెడ్డికి సాటి ఎవరూ లేరని మరో సారి నిరూపించుకున్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను తన వారిని ఎల్లవేళలా కాపాడుకుంటూ పార్టీ పరంగా కార్యక్ర మాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న కసితో రేవంత్ రెడ్డి చేయని కార్యక్రమాలు లేదు, పడని అగచాటులేదు, రేవంత్ రెడ్డి ఎదుగుదలను గత ప్రభుత్వము ఓర్వ లేక అరెస్టు చేసి జైల్లో పెట్టిన తాను అనుకున్న లక్ష్యాన్ని చేదించాడే తప్ప ఎక్కడ కుంగిపోలేదని, తను నమ్మిన సిద్ధాంతమే తనను ఈరోజు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చో పెట్టిందనడానికి రేవంత్ రెడ్డి కృషి అమోఘమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కీర్తిస్తుంటే కొంతమంది గుంట నక్కలకు మింగుడు పడక ఏమి చేయాలో తోచక ఉండి పోవాల్సిన పరిస్థితి వచ్చింది.



### పూర్తి అవినీతిలో కూరుకుపోయిన మున్సిపల్ శాఖ ప్రక్షాళన జరిగే నా.?

టిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ పూర్తిగా అవినీతిమయమైపోయింది. అనుమతులు లేని నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోముఖ్యంగా మున్సిపల్ శాఖలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని అవినీతి అరిధికారులు వందల కోట్లకు పడగలెత్తిన సందర్భాలు కోకోలోలు. అధికారంలోకి వస్తే అవినీతి అధికారుల భరతం పడతాం అని పదేపదే రేవంత్ రెడ్డి చెప్పిన గత ప్రభుత్వ అధికారులు ఎవరు వినకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలకే వత్తాసు పలికిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు మున్సిపల్ శాఖపై విచారణ చేపడితే గ్రేటర్ హైదరాబాదులో ఎన్నో అవినీతి అక్రమాలకు బయటపడతాయని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అధికారులు వారి జేబులు నింపుకున్నారని అనుమతి లేకుండా ఎన్నో బిల్డింగులు షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించిన అధికారులు పట్టించుకోలేదని అలాంటి వాటిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీ విచారణ జరిపితే ప్రభుత్వ సొమ్మును తిన్న అధికారులు అందరూ బయటకు వస్తారని, సామాన్య మధ్యతరగతి ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే హడావుడి చేసే మున్సిపల్ అధికారులు బడా బాబుల కు మద్దతు పలికారని అలాంటి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఏ అధికారిపై శాఖా పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని మున్సిపల్ శాఖలో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇన్ని సంవత్సరాలు అక్రమ మార్గంలో అవినీతి చేస్తూ కోట్లు సంపాదించుకున్న అవినీతి అధికారులు ఏమి చేయాలో తోచక ఇబ్బంది పడుతున్న అధికారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా అధికారులు తిన్న సొమ్మును కక్కిస్తుందో చూడాలి.

## అబద్దాల ప్రచారంతో
## కాంగ్రెస్ గద్దెనెక్కింది

- మేం చర్యలు తీసుకుంటే సగం మంది జైల్లో ఉండేవారు
- నర్సాపూర్ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**మెదక్ (ప్రశ్న న్యూస్):** :తెలంగాణలో అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వాళ్లు గ్లోబెల్స్ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని తెలిపారు. నిజం గడప దాటే లోపు అబద్ధం ఊరంతా తిరిగివచ్చినట్టు అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్‌కు పనితనం తప్ప పగతనం తెలియదన్నారు. నిజంగా కెసిఆర్ అనుకుంటే సగం మంది కాంగ్రెస్ నాయకులు జైల్లో ఉండేవారని హెచ్చరించారు. హౌసింగ్ స్కాములపై సిఐడి విచారణ చేస్తే పెద్ద రిపోర్ట్ వచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంటులో జరిగిన భద్రతా వైఫల్య ఘటనపై మాజీ మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. ఈ రోజు పార్లమెంట్ లో జరిగిన ఘటన బాధాకరం అని అన్నారు. తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్ రావు అన్నారు. అత్యంత భద్రతతో కూడిన పార్లమెంటులో ఎంపీలకే భద్రత కరువైందని అన్నారు. కొత్త పార్లమెంటు కట్టి ఏం లాభమని హరీశ్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ పెద్దల మాటలు ఘనంగా ఉంటాయని, చేతల్లో మాత్రం ఆ ఘనం లేదని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్ళు గోబెల్స్ ప్రచారం చేశారు. మనం చేసిన కృషి నిలకడ మీద తెలుస్తుంది. పని తనం తప్ప పగ తనం తెలియని నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ నేతల హౌసింగ్ స్కాం మీద రిపోర్ట్ వస్తే ప్రజా సంక్షేమమే ముఖ్యమని మనం దృష్టి పెట్టాం. పగ మీద దృష్టి పెట్టలేదు. మన ప్రభుత్వం ఉన్నప్పుడు అరెస్టులు చేసి ఉన్నట్లయితే కాంగ్రెస్ నాయకులు సగం మంది జైళ్లలో ఉండేవారు. కానీ మనం అలా చేయలేదు. గెలుపు ఓటములు సహజం ఒలికిపోయిన పాల గురించి ఆలోచన వద్దు. భవిష్యత్తులో సాధించే విజయం గురించి ఆలోచిద్దాం. అందరం కలిసి శ్రమించి విజయం వైపు వెళ్దాం. బీఆర్ఎస్ పార్టీకి ఒడిదొడుకులు సహజం. 2001 నుండి ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నాము. ఎదిగినా ఒదిగి పని చేశాం. పాలు, నీళ్ళు ఏంటి అనేది నాలుగు రోజుల్లో ప్రజలు గుర్తిస్తారు. అధికార పక్షం అయినా, ప్రతి పక్షం అయినా మేం ప్రజల పక్షం. ఇచ్చిన హామీలు అమలు చేసేలా పోరాటం చేస్తాం. నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ ఆందోళన వద్దు. నర్సాపూర్ లో అన్ని మండలాలు మంచి లీడ్ ఇచ్చాయి. అందరూ బాగా కష్ట పడ్డారు' అని హరీశ్ రావు భరోసా కల్పించారు.నర్సాపూర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో మాజీ మంత్రి హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడి గుర్తుకు వస్తుందన్నారు. పార్లమెంట్ సభ్యులందరి భద్రత కోసం ప్రార్థిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ లో పోస్టు చేశారు. అందరూ కష్టపడ్డారు. నర్సాపూర్ లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టేలా చేశారు. శిరస్సు వంచి నమస్కారం తెలియచేస్తున్నాను. కష్టపడిన వారిని కచ్చితంగా గుర్తు పెట్టుకుంటాం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపిస్తాం. పార్టీ ఓటమి అనేది ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే. గమ్యం చేరేది మన బీఆర్ఎస్ పార్టీ నే. మన మానసిక స్థైర్యాన్ని దెబ్బకొట్టే ప్రయత్నం అధికార పక్షం చేస్తుంది. ఫోన్ చేస్తే గట్టిగా గంటలో అందుబాటులో ఉంటాను. మీ ఎమ్మెల్యే సునితమ్మతో పాటు నేను అందుబాటులో ఉంటా. పని తనం తప్ప పగతనం తెలీదన్నారు.

# మళ్లీ తెరమీదకు మాజీ మంత్రి మల్లన్న
## మాయమైన భూమిపై కేసు

- మల్లారెడ్డి భూ కబ్జా లపై సిబిఐ విచారణ కోరుతున్న బాధితులు - చెరువులు, కుంటలు, కాలువలు ఏది వదలని మల్లారెడ్డి బలగం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికారబలంతో అడ్డదారిలో గిరిజనుల భూమిని లాకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మాజీ కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయల భూమిని తన బినామీల పేరుతో రేజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు బాధితులు రోడ్డెక్కారు.నమ్మించి నట్టేట ముంచిన మల్లారెడ్డి పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలనీ ప్రభుత్వంకు విన్నవించారు.మల్లారెడ్డి బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయంను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అవినీతి దంద మరోసారి వెలుగు చూసింది. మేడ్చల్ జిల్లా కేశవరం గ్రామ పరిధిలో వేల కోట్ల రూపాయల విలువ చేసే వ్యవసాయ భూమి, గిరిజనుల భూములను మల్లారెడ్డికి చెందిన అనుచరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారని స్థానికులు ఆరోపించారు.గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 33,34,35 లోని 47 ఎకరాల భూమి మల్లారెడ్డి కి చెందిన 9 మంది బినామీల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారని గిరిజనులు ఫిర్యాదులో పేర్కొన్నారు.మల్లారెడ్డి అంటే భూ కబ్జాలు చేస్తారని, శ్రీనివాసరెడ్డి కేశవరం మాజీ సర్పంచ్ భర్త గోనే హరి మోహన్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డితో సహా పలువురు బినామీల పేర్లను తెరమీదకి తీసుకొచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,అర్ధరాత్రి వేళ గుర్తుచప్పుడు కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి స్థానికుల పొట్ట కొట్టారని బాధితులు ఆరోపించారు.మూడు చింతలపల్లి ఎమ్మార్వో పై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం గమనార్హం.ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. కోట్ల విలువ చేసే భూమిని భూ బకాసురుల నుండి రక్షించి భూ యజమానులకు అప్పగించాలని కేతావత్ బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. నిలక్షరాశులయిన మమ్మల్ని మోసం చేశారని,ఐదుగురికి ఒక్కొక్కరికి ఒక్కో లక్ష రూపాయల చొప్పున ఎడు లక్షలు ఇచ్చి భూమిని రాయించుకున్నట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు.మాయ మాటలు చెప్పి మొత్తం భూమిని వారి పేరుమీదికి మార్చుకునేల మా చేత సంతకాలు చేయించుకున్నట్లు బాధితులు స్పష్టం చేశారు. కేశవరం గ్రామంలో బాధితులే కాదు గ్రామస్థులు కూడా మంత్రి చేసిన మోసాలు గురించి రేపు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ లో సిఎం రేవంత్ రెడ్డి కి ఫిర్యాదు చేస్తామన్నారు.ఒకవేళ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం అవుతాము అని గ్రామస్తులు తెలిపారు. మరి కొందరు మంత్రి మేడ్చల్ నియోజకవర్గంలో ఆయన అంత ఇంత కాదు ప్రభుత్వం ఓ



కమిటీ వేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో
## పెరుగుతున్న చలితీవ్రత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత పెరిగింది. కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతుండడంతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. నేడు, రేపు కూడా చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణశాఖ తెలియజేసింది. దీనికితోడు ఆకాశం మబ్బులు పట్టి ఉంటోంది. మొన్న రాత్రి నుంచి నిన్న ఉదయం వరకు అత్యల్పంగా రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్‌లో 12.8, పటాన్‌చెరులో 13.2, ఆదిలాబాద్ 13.7, హకింపేట 14.5, రామగుండం 14.6, హన్మకొండ 15, దిండిగల్ 15.7, నిజామాబాద్ 16.5, హయత్‌నగర్ 16.6, హైదరాబాద్ 16.6, ఖమ్మం 17, నల్గొండ 17.4, భద్రాచలం 18, మహబూబ్‌నగర్ 18.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# బీసీ, ఎస్సీలకు జగన్ మాయ మాటలు

- బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారు
- పాయకరావుపేట బిసి సద్సులో లోకేశ్



**అనకాపల్లి (ప్రశ్న న్యూస్):** బీసీ, ఎస్సీలకు జగన్ మాయ మాటలు చెప్పాడని, టీడీపీ యువనేత నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు 10 శాతం తగ్గించిన దుర్మార్గుడు జగన్ అని, బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించింది జగన్ ఆరోపించారు. పాయకరావుపేట నియోజకవర్గనీ పెనుగొల్లులో బీసీ సంఘాల నేతలతో టీడీపీ యువనేత నారా లోకేష్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ అడిగి తెలుసుకున్నారు. 'పాయకరావుపేట పౌరుషాలపేట. ఇక్కడ ప్రజలు చూపించిన ప్రేమ ఎప్పుడూ మర్చిపోలేను. బీసీలకు పుట్టినిల్లు టీడీపీ. బీసీలకు న్యాయం టీడీపీతోనే సాధ్యం. బీసీలకు రాజకీయ, ఆర్థిక స్వాతంత్య్రం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించింది టీడీపీ. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఒక్క టీడీపీ మాత్రమే. ఆదరణ పథకం అమలు చేసింది చంద్రబాబు. కీలకమైన పదవులు బీసీలకు ఇచ్చింది టీడీపీ. నా బీసీ, నా ఎస్సీ అంటూ జగన్ మాయ మాటలు చెప్పాడు.

బీసీ కార్పొరేషన్లు జగన్ నిర్వీర్యం చేశారు. బీసీ రిజర్వేషన్లు 10 శాతం తగ్గించిన దుర్మార్గుడు జగన్. బీసీ సబ్ ఎ÷-లాన్ నిధులు పక్కదారి పట్టించింది జగన్. బీసీ మంత్రికి 100 సార్లు సవాల్ చేశా. ఎవరి హయాంలో బీసీలకు న్యాయం జరిగిందో చర్చకు సిద్ధమా అని... అటు నుంచి సౌండ్ లేదు. 64 మంది బీసీలను వైసీపీ నాయకులు చంపేశారు. 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టింది వైసీపీ ప్రభుత్వం. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయించి నిధులు కేటాయిస్తామని హామీ ఇస్తున్నానని లోకేష్ అన్నారు.

## కెటిఆర్‌లో అధికారం పోయిందన్న బాధ

- ప్రభుత్వంపై విమర్శలకు సీతక్క కౌంటర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలవిగానీ హామీలు ఇచ్చారంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం పోయేసరికి తట్టుకోలేక ఎకసక్కెపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా అధికారంలో ఏం వెలగబెట్టారో ప్రజలు చూస్తున్నారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు అంత తొందర పాటు వద్దన్నారు. అధికారం పోయిందన్న బాధ కేటీఆర్‌ను వెంటాడుతోందని అన్నారు. తాము ఇస్తా అన్న దానికి బీఆర్ఎస్ వాళ్ళు పెంచి చెప్పారు కదా అని ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఒక్కో హామీ అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామన్నారు. కాంగ్రెస్ గెలిచిందని ప్రజలంతా సంతోష పడుతున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. దీనిని కూడా తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అప్పుల గురించి మాట్లాడుతూ...లెక్కలు ఉన్నాయని అంటున్నారని, లెక్కలు కాదు దుబారా గురించి తాము లెక్కలు తీస్తున్నామని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588